గతము యోచించుమోయి భా–రతకుమార

సీ॥ ఆంధ్రకేసరి తిలక్ – అనిబిసెంటులదీక్ష
తెల్లవారలు జూచి – తల్లడిల్లిరి
పెద్దనాదుల భావ – పేశల కావ్యంబు
లాలించి తలవంచి – రన్యకవులు
బంగారు పంటలు – పండు దేశంబని
అన్య దేశప్రజ – లాసపడిరి
దాన ధర్మములకు – దల్లి యియ్యదియని
మారు మూలలకీ ర్తి – మారుమ్రోగె

తే॥గీ॥ వివిధ కళలకు నెలవయ్యె – వింతగాగ
భరతదేశంబు మన మహా – భాగ్యమునకు
నంజలి ఘటించి దేవున – కమిత భ క్తి
మాతృ భూరక్షణకు నీవు – మరలుమోయి!

సీ॥ ఆంధ్ర భోజుండు రాయ – లతిపరాక్రమమున
పాలించె దేశంబు – బహుళకీ ర్తి
తమిళరాజులు బూని – తళుకు లీనెడి దేవ
ళముల గట్టిరి శిల్ప – లక్ష్మి మెఱయ
చేత ఖడ్గము దాల్చి – శ్వేతజాతిని వెల
పించె ఝాన్సీలక్ష్మి – వీరనారి
రాజరాజనరేంద్ర – రాజు భారతమును
తెనిగింప జేసి కీ – ర్తిని గడించె

తే॥గీ॥ ర క్తమును ధారపోసిరి – రాజపుత్ర
వీరవర్యులు చరితలో – విలువబొంది
వర్ధిలిన పుణ్యభూమిర!– భరతభూమి
కన్నుతెరచి చూడుమా! దీని – ఘనత నీవు

ఉ॥ సత్యమహింస యెల్లెడల – చాటిన గాంధిని
గన్నతల్లి, సా
హిత్యమునన్ బ్రసిద్ధ, కళ – లెల్లను నేర్చిన దిట్ట, ధీరులన్
నిత్యముగాంచు పుణ్యసతి, – నీతికి స్థానము
భారతంబు సం
స్తుత్య చరిత్ర భ క్తిమతి – తో నుతి చేయుము
మాతృభూమికిన్

సీ॥ సిరి సంపదలు విల – సిల్లు దేశంబంట
రాజవర్యుల గన్న – రాజ్యమంట
సంగీత సాహిత్య – సారసుధాధార
లందించు నట్టి పు – ణ్యావనియంట
బహు కులమతములన్ – బడసియు నైక్యము
విడువక నున్నట్టి – పుడమియంట
దేశ దేశములందు – దేదీప్యమానయై
ఘనత నొందిన రత్న – గర్భయంట

తే॥గీ॥ అట్టి నీ పూర్వదేశ వి – ఖ్యాతి దలచి
మాతృభూమి కొకింతయు – మచ్చ తేక
నెల్లవేళల క ర్తవ్య – మెఱిగినీవు
నడచుకొనుమోయి భారత – నారి బిడ్డ

ఆ॥వె॥ దేశసేవయెగద – దేవసేవయనంగ
దేశ రక్షణయెగ – ధీరులకు స
ముచితమైన మార్గ – మోయి భారత వీర!
వెలుగు బాటయందు – మెలగుమయ్య

సీ॥ గాంధీ మహాత్ముని – కార్యదీక్షా దక్ష
తన్ దేశ దాస్యంబు – తలగిపోయె
జవహరు జూపిన – శాంతి పథంబున
నల్ల కల్లోలంబు – లణగిపోయె
వీరేశలింగము వెలలేని కృషిచేయ
మూఢ విశ్వాసముల్ – మూలబడియె
లాల్‌బహదూర్ శాస్త్రి – లక్ష్య పవిత్రత
మఱువ దిప్పటికిని – మన ప్రజాళి

తే॥గీ॥ అట్టి వీరులు మనదు పు – ణ్యంబువలన
భారతావనిం బుట్టిరి – భారతీయ
పౌర! లేలెమ్మ యింకను – పౌరుషమున
దేశసేవను జేయగ – దీక్షబూని

ఉ॥ నేటి ప్రజాప్రభుత్వమున – నీవొక పౌరుడవై
ప్రజాళిలో
చేటును ద్రుంచిపైచి శ్రమ – జీవుల కష్ట
మెఱింగి వారికే
లోటును గల్గనీక బుధ – లోకము మెచ్చ
పవిత్రమైనదే
బాటన సాగిపోవుమిక – భారత పౌరుడ!
భావి పౌరుడా!

(ఆకాశవాణి సౌజన్యంతో)

కె. రాజేంద్రప్రసాద్, బి. యస్సి. (తృతీయ)

# తీరిన కోరిక

'ఎక్కడ చూసినా' 'కుటుంబ నియంత్రణం అమలు జరపండి' అంటూ అనర్గళ ఉపన్యాసాలూ, 'ఇద్దరూ లేక ముగ్గురు చాలు' 'ముగ్గురు పిదప ఎందుకు భారం?' అంటూ వాల్‌పోస్టర్లూ, 'ఒకటి, రెండు, మూడైతే ముద్దు, అనే సినిమా పాటలూ, ఎవరాచరిస్తే ఎట్లా ఉంటుందో ఆలోచించాలి మరి!

లలిత ఇటువంటి ఆలోచనాపయోధిలో మునిగి తేలుతుంది. 'మీ కోసం నే నాగుతానా?' అంటూ టైమ్ చకచకా పరిగెడుతోంది. ఏవో ఆలోచనల దొంతరలు – ఆ పైన కోరికల పరంపరలు........

'ఠంగ్' మని గడియారం కొట్టేసరికి ఉలిక్కి పడి అటువైపు చూసింది. నాలుగున్నర! 'మోహన్ వచ్చే టైమయ్యింది. ఇట్లా కూర్చోకూడదు' అనుకుని బాత్‌రూమ్‌లోకి వెళ్ళి ముఖం కడుక్కుని, బొట్టుపెట్టుకుని వచ్చింది. తలుపు తీసి 'వలపుల రేడు మోహను' ది కోసము స'లలితా'ను రాగంతో చూసే 'గోపికాముగ్ధ' లాగా ఎదురు తెన్నులు చూస్తోంది.

లలిత, మోహన్‌ల పెళ్ళయి ఏడేళ్ళయింది. వారిది ప్రేమవివాహం. కాలేజీలో ఒక ఇంగ్లీషు నోట్సుద్వారా పరిచయమై, ప్రేమగా మారింది. రెండు కుటుంబాల పెద్దవాళ్ళు గూడా వీరి వివాహానికి అభ్యంతరం చెప్పలేదు. తరువాత మోహన్‌కి ఇక్కడ ఉద్యోగం దొరికింది. కాపురం ఇక్కడ పెట్టారు.

అదుగో, మోహన్ వస్తున్నాడు! గడప వరకు వచ్చి నుంచుంది. మోహన్ వస్తూనే చేతులు వెనక్కి పెట్టి 'లల్లీ ఏం తెచ్చానో కనుక్కో?' అన్నాడు

'ఏం తెస్తారు? జీతాలు వచ్చినాయి కాబట్టి చీరెలు, మీకు పాంటులు, చొక్కాలు తెస్తారు? బుల్లిబుల్లి చొక్కాలు, గౌన్లు కొనే భాగ్యం కల్పించలేదుగా భగవంతుడు?'

'అలా అనకు లలితా! ఆ రోజూ వస్తుంది! తొందర పడకు!'

'ఏం తొందరండీ? ఎప్పుడూ అలానే అంటారు! ఏడేళ్ళయింది పెళ్ళయి? ఇంతవరకు ఒక్క బాబు కాని, పాపాయిని కాని ఇచ్చిన పాపాన పోయాడా? భగవాన్! ఏమిటీ పరీక్ష?' గొంతు గాద్గదికమైంది.

'ఊరుకో లలితా!' అంటూ సముదాయించ సాగాడు మోహన్.

మర్నాడు —

లలిత మోహన్‌ను ఆఫీసుకు పంపి, తనూ తిని నిత్య కార్యక్రమమైన కిటికీ దగ్గర కూర్చుంది.

'అత్తయ్యా' అంటూ వచ్చాడు పక్కింటి వారి ఐదేళ్ళ బాబు.

'రా బాబూ!' అంటూ పిల్చింది.

'ఎప్పుడూ ఎటో చూస్తూ ఉంటావేమిటత్తయ్యా?' అమాయకంగా అడిగాడు బాబు.

సమాధానంగా చిరునవ్వు నవ్వింది. కాసేపు కబుర్లుచెప్పి వెళ్ళిపోయాడు బాబు.

'చస్తున్నానమ్మా ఈ పిల్లలతో! ఎందుకు పుట్టిస్తాడో ఆ భగవంతుడు? మీ యింటి కేమైనా వచ్చాడా మా వాడు?' అంటూ ప్రవేశించింది పక్కింటావిడ కాంతమ్మ.

'ఇప్పుడే వచ్చి వెళ్ళాడు. అదేమిటండీ అలాగంటారు? మనకి కావాల్సి వస్తే మాత్రం కలుగుతారా? చెప్పండి?'

'అః.... అ .... అప్పుడే ఏం తెలుస్తుంది? ఓ ఇద్దరు పుట్టిన తరువాత గాని తెలీదు?' అంటూ వెళ్ళిపోయింది కాంతమ్మ.

'నేనేం పాపం చేశాను? నా కొక్క బాబుని ప్రసాదిస్తే ఏం పోయింది? పిల్లలున్నవారికి వద్దన్నా కాదీ పుట్టిస్తావు? లేనివారికి అసలు పుట్టించవు? ఏమిటో నీ మాయ?' అనుకుంటూ కూర్చుంది లలిత.

సరిగ్గా ఐదయ్యింది. వాన తుపరలు పడుతున్నాయి. కాసేపటిలో వాన పెద్దదయ్యింది. టైమ్ ఇదే సమయమని పరిగెడుతోంది.

వాన ఉధృత మౌతోంది. బయట వాహనాలేవీ

తిరగటం లేదు.

'చిన్నప్పుడైతే ఉషారుగా వానను చూస్తూ ఉండేది. ఇప్పుడా ఉషారు లేదు భయంఎక్కువైంది. తన మోహను రాలేదు అంతే!

బయట వరండాలో ఎవరో ఒక అమ్మాయి, పక్కగా ఒక చిన్న అబ్బాయి నుంచొని ఉన్నారు. వాన తగ్గటానికి ప్రయత్నం చేస్తోంది.

'లోపలికి రండి!' అంది తలుపు తీసి.

లోపలికొచ్చారు. ఉలిక్కిపడింది లలిత.

'నువ్వా! వసూ!'

'నేనే లల్లీ!' ఆశ్చర్యంతో అంది వసుంధర.

వసుంధర, లలిత క్లాసుమేటు లలితకన్నా ఒకేడు వెనుకగా పెళ్ళయింది. ఇలా కలుసు కునేప్పటికి చాలా సంతోషం పొందింది లలిత.

'కూర్చో వసూ! ఎవరూ? మీ తమ్ముడా?' అని అడిగింది ప్రక్కనున్న అబ్బాయిని చూసి.

'కాదే మా అబ్బాయి వేణు!'

'భగవాన్! ఏమిటి నాకీ పరీక్ష? నాపై నీకెందుకు కోపం? నేనేం పాపం చేశాను?'

ఇది అసూయ కాదు పిల్లల కోసం పరితపించే ఆడదాని మూగబాధ!

'ఏం చేస్తున్నారే మీ వారు? ఇక్కడి కెట్లా వచ్చావ్?' లలిత అంది.

'రైల్వే డిపార్టుమెంట్‌లో పని. ఇక్కడ మా మామగారు ఉన్నారు. మావారికేదో శలవులైతే వచ్చాం. వీడికి లాగూ, చొక్కాలు కొనుక్కొస్తున్నా సరే.... మీ వారేం చేసున్నారు?'

'ఇక్కడ ఆఫీసులో పని. ఇంకా ఆఫీసు నుండి రాలేదు.'

వారిమధ్య కొన్ని నిశ్శబ్దక్షణాలు దొర్లిపోయాయి.

'వాన వెలసి నట్లుంది వస్తా! ఇదిగో ఈ రెండు సందులు తరువాత బజారే! ఎప్పుడన్నా రా! నాలుగ్గు రోజులుంటాను. అప్పుడప్పుడు వసూనే ఉంటాను. ఇక్కడ నువ్వున్నావని తెలీదే! తప్పకుండా రా!' అంటూ బయల్దేరింది వసుంధర.

'అట్లాగే' అంది లలిత. వెళ్ళిన వేపే చూస్తూ ఉంది.

ఇంతలో మోహన్ వచ్చాడు. బట్టలన్నీ తడిసి పోయాయి బట్టలన్నీ పిండి ఆరేసి, భోజనం పెట్టింది. చల్లగా నిద్రకు జారుకున్నాడు మోహన్.

* * * *

మర్నాడు—

ఆరోజు ఆదివారం. మోహన్ ఇంట్లోనే ఉన్నాడు లలిత ఏదో వీక్లీ తిరగేస్తోంది. పక్కింటి మాటలు జోరుగా వినిపిస్తున్నాయి.

'బజారు కెడుతున్నా ఏం కావాలో చెప్పు?' అంటున్నాడు సుబ్బారావు.

'చెప్పమంటారా! ఒకటి రెండుకు పలకలు పెన్సిళ్ళు, మూడు నాలుగుకి లాగూలు, చొక్కాలు, మరేమో చంటిదానికి చలి, జ్వరం మందు కావాలి. ఏదెట్లాఉన్నా చివరిది తప్పకుండా కావాలి. లేకపోతే జ్వరం ఎక్కువై పోతుంది?'

'అయ్యబాబోయ్! పుస్తకాలు, అవి కనీసం ఐదు. లాగూ, చొక్కాలు ఇరవై. చలి, జ్వరంకి పాతిక. ఇప్పుడు నా దగ్గర ఉంది ఇరవై రూపాయలు. ఇవన్నీ ఎట్లాతేను? నేను పోషించలే నీ సంసారాన్ని నా వల్లకాదు. వాళ్ళు చెప్పినపుడు ఇద్దరు పుట్టగానే ఆపరేషన్ చేయించుకుందా మంటే ఏవో సాకులు చెప్పావు. ఉద్యోగమా చిన్నది. ఖర్చులా ఎక్కువ. ఇప్పుడనుకుని ఏం లాభం?'

'పోనీ మోహన్ గారి నడిగి ఇరవై రూపాయలు తీసుకోండి. జీతం రాగానే ఇస్తానని చెప్పండి. కనీసం జ్వరం మందైనా తీసుకు రండి!'

ఆ పైన మాటలు వినిపించ లేదు.

మోహన్ లలిత వంక అదోలా చూశాడు. ఒక్కసారి మోహన్ వంక చూసి మళ్ళీ పుస్తకంలోకి తలొంచుకుంది.

'మోహన్ గారు' అంటూ వచ్చాడు సుబ్బారావు. అతని వాలకం చూస్తే అభిమానం దెబ్బ తిన్నట్లుగా ఉంది.

'మీ జీతం వచ్చిందనుకుంటా? ఓ ఇరవై రూపాయలుంటే ఇవ్వండి. నా జీతాలు రాగానే ఇచ్చేస్తాను'

మోహన్ ఇస్తూ 'తొందరేం లేదులెండి! మీ దగ్గరున్నప్పుడే ఇవ్వండి ' అన్నాడు.

సుబ్బారావు వెళ్ళిపోయాడు.

'చూశావా లల్లీ? పిల్లలుంటే ఉండే అనర్థకం..'

'ఉంటే అనర్థకం చెబుతున్నారు గాని లేకపోతే వచ్చే బాధను చెప్పరే? ఒక్క బాబును గూడా

ఇవ్వలేదు ?' ఎటో చూస్తూ అంది లలిత.

* * * *

ఆ సాయంత్రం—

'అక్కయ్యా !' అంటూ ప్రవేశించింది పద్మజ.

'ఏం టమ్మా ?' అంటూ వంటింట్లోంచి బయటకు వచ్చింది లలిత.

'రేపు మా బాబుకు బారసాల. నువ్వు తప్పకుండా రావాలి !'

'అలాగే' అంది లలిత.

వెళ్ళింది పద్మజ.

'వసుంధర ఇల్లు కూడా పద్మజ వాళ్ళళ్ళ దగ్గరే కాబట్టి వసుంధరని కూడా చూసి రావచ్చు' ను కుంది లలిత.

ఆ రేపు రానే వచ్చింది—

మోహన్‌ను ఆఫీసుకు పంపించి, బజారు కెళ్ళింది. ఆ బాబుకి సరిపోయే బుల్లిబుల్లి చొక్కాలు, ఆట బొమ్మలు, ఇంకా ఇతరత్రా కొని ఇంటికి వచ్చింది

సాయంత్రం ఆకుపచ్చని చీరె కట్టుకుని గులాబి రంగు బ్లౌజు వేసుకుని బయలు దేరింది.

పద్మజ సాదరంగా ఆహ్వానించింది. బాబు బార సాల చాలా వైభోగంగా జరిగింది. లలిత తను తెచ్చినవి ఇచ్చేసింది.

'లలితా ! నీక్కూడా ఒక బాబు పుడితే కొచ్చే బాగుండేది ? మేము చక్కగా బారసాల ఎంత వాళ్ళం !' అంది పేరంటాళ్ళలో ఒకరైన పార్వతమ్మ. అంతా గొల్లున నవ్వారు.

అప్పటి వరకూ కళకళ లాడుతున్న ఆమె మోము చిన్న వోయింది. ఇటువంటి మాటలు చాలవూ ? మనసు గాయపడటానికి !

అక్కడ నుంచి వసుంధరని కూడా చూసివద్దా మనుకున్నా, వెళ్ళలేక ఇంటికి తిరిగి వచ్చిం". ఏమిటో ? ఎవరైనా బాబు విషయం ఎత్తితే ప్రమిగ లేని కోపం.... తెలియరాని ఆవేదన.... తీరని వాధ ...

ఇంట్లోకి వచ్చి మంచం మీద వాలి వోయింది. తన దురదృష్టానికి వెక్కి వెక్కి ఏడ్చింది.

ఇంతలో! మోహన్ వచ్చాడు, ఎర్రగా జ్యోతుల్లా ఉన్న ఆమె కళ్ళని చూసి. ఆందోళన పడి దగ్గరకు చేరి 'లలితా ! ఎందు కేడుస్తున్నావ్ ?' అంటూ సముదాయించ సాగాడు. లలిత మౌనంగా ఊరుకుంది వోయింది. ఆమె విచార వదనం, మౌనముద్ర చూసి ఏం జరిగిందో గ్రహించుకున్నాడు.

* * * *

కాలక్రమానికి పరిథుల్లేవు. కాలచక్రం తిరిగి పోతోంది తనదేం తప్పులేనట్లుగా. కొద్ది నెలలు అలాగే కాలగర్భంలో కలిసి పోయాయి.

ఒకనాడు—

లలిత తూలి పడిపోయింది తిన్న అన్నం రెండు మూడు సార్లుగా వెళ్ళిపోతోంది.

లేడీ డాక్టరును పిలుచుకు వచ్చి చూపించాడు మోహన్.

'మీ భార్య గర్భవతండీ !'

నవ్వుతూ అంది లేడీ డాక్టరు.

ఆ దంపతులు పొందిన ఆనందానికి అవధుల్లేవు.

తమ కలలు పండినయ్ !

లలిత, ఇక ఒంటరిగా ఉండాల్సిన పనిలేదు !

కాలప్రవాహంలో మరి కొన్ని నెలలు వెళ్ళి పోయాయి.

'మొదటి కాన్పుకు హాస్పిటలే శ్రేయస్కరం'

అన్న సూక్తిని అక్షరాలా పాటించాడు మోహన్.

లేడీ డాక్టరు దగ్గరకు తీసికెళ్ళాడు.

'ఇది చాలా సీరియస్ కేస్ సార్ ! కాన్పుకొంచెం కష్టమవుతుంది. కనంగానే ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. తరువాత ఇక పిల్లలు కలగక పోవచ్చు. శిశువు కలిగే వరకు మీ ఆవిడకు ఈ విషయం తెలియనీయకండి తెలిస్తే చాలా ప్రమాదం !'

'లేదు డాక్టరు గారూ ! చెప్పను :'

'పుట్టే శిశువును, తల్లిని నాకు దక్కించు బాబూ ?' మూగ వ్యధ చెందుతున్నాడు మోహన్.

'ఏమిటీ ? లలిత నన్నిడిచి వెళ్ళిపోతుందా ?'

'అప్పుడు నా గతేమిటి ?'

ఏమిటో ! పిచ్చి ఆలోచన్లు ? నా లలితను బ్రతికించుకుంటాను. లలిత నా నుండి దూరం కావటానికి వీల్లేదు ? .... లలితలేని నా జీవితం వ్యర్థం....'

మోహన్ మనసుతో తీవ్రమైన పోరాటం సల్పుతున్నాడు.

'డాక్టరు గారూ ! మీ రడిగినంత ఫీజు చెల్లిస్తాను. శిశువును, తల్లిని నాకు దక్కేటట్లు చేయండి' అంటూ బయటకు వచ్చిన డాక్టరుని అడిగాడు

'మగవారైయుండి మీరే ఇంత కంగారు పడితే ఎలా ? ఏం భయం లేదు. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను !' అంటూ లోపలి కెళ్ళిపోయింది.

మోహన్ పిచ్చివాడిలా అటూ ఇటూ తిరుగుతున్నాడు. మోడుబారిన హృదయాలతో ఎడారిలో దారి కానక నడుస్తూ ఒయాసిస్సు కనపడిన వానివలె 'శిశువు ఏడ్పు' వినిపించగానే అంతులేని సంతోషం పొందాడు.

లలితకు కవల పిల్లలు కలిగారు అందుకే కష్టమయింది. ఒకఆడ, ఒకమగ, లలిత సంతోషానికి అవధుల్లేక పోయాయి. డాక్టరు పత్యం అది. జాగ్రత్తగా తీసుకోమని చెప్పి డిస్చార్జి చేసింది. లలిత పట్టపగ్గాల్లేని ఆనందంతో యింటికి వచ్చింది.

'దేవుడికి ఒకహృదయం ఉంటుంది. మన కోరిక తీర్చాడు. ఈ యిద్దరూ నా రెండు కళ్ళు' ఆనందంతో అంది లలిత.

'అప్పుడేమన్నావ్ ?' అంటూ ప్రశ్నించాడు మోహన్.

'ఏదో అన్నాను లెండి. మన కుటుంబం చూస్తే చాలా సంతోషంగా ఉందండి.

'కుటుంబ నియంత్రణ అమలు జరిపితే అధిక వ్యయాన్ని అరికట్టవచ్చు. అదల్లావుంచు. ఇప్పుడు నాకొచ్చే జీతంతో వీరిద్దరిని మంచి చదువులు చదివించి వైభోగంగా పెళ్ళి చెయ్యొచ్చు ...'

నవ్వుతూ అతనివంక చూసింది లలిత.

కె. వి. యల్. నరసింహశాస్త్రి, జూనియర్ ఇంటర్.

# " నీ గమ్యస్థానం "

ఏది నీ గమ్యస్థానం ? మరి నీ వెక్కడ కెళుతున్నావ్ ?
భీరువు వలె జంకుతావెందుకు ? ధైర్యం పుంజుకో
సినిమాలు, సిగరెట్లే నీ జీవిత లక్ష్యంగా భావించావ్
చదువు సంధ్యలు వినయ విధేయతలు కాలతన్నావ్
పరువు, ప్రతిష్ఠలు పూర్తిగా భగ్నం చేసికొన్నావ్
నిరాశా, నిస్పృహలతో చిక్కి శల్య మవుతావెందుకు ?
ఉన్ననాడు చేయి జారావు ! అతిగా నోరుకూడా జారావ్ !
లేనినాడు చేయి చాపావు ? సిగ్గు విడచి బతిమలాడావ్ !
క్లబ్ కబుర్ల రాయుళ్ళ వల్లోపడి చెరుపు కొని తెచ్చుకొన్నావ్ :
అందువల్లనే ఈ మధ్య అంతగా మారిపోయావన్న మాట !
చెడుకాలం దాపురించిన నాడు చెప్పినా వినపడదు కదా !
ఏది నీ గమ్యస్థానం ? మరి నీ వెక్కడ కెళుతున్నావ్ ?
గడచి పోయిన జీవితాన్నే స్మరిస్తూ, దుఃఖించడం దేనికి ?
జేబులో చిల్లిగవ్వ లేనప్పుడలా కూర్చుంటే భవిష్యత్తెలా ?
కేరింతలు గొట్టే ఆ యాకాశ పక్షుల పోషకుడెవరు ?
అందం ఆనందంతో నిండియున్న ఆ ప్రకృతిని పరికించు.
ఎంతవరకు మనస్సు స్థిమిత పరచుకుంటే అంత మంచిది
వయస్సు పెరిగిన కొద్ది విజ్ఞానం కూడా పెంచుకోవాలి బ్రదర్ !
ఏటికి ఎదురీదటం లాంటిదీ మానవ బ్రతుకు తెలిసికో
బ్రతికి సాధించాలి గాని, చచ్చి ఏమి సాధించలేవు సుమా !
ఆర్తనాదముల నాలించే ఆ భగవంతు డున్నాడు గదా !
నీ విశ్వాసమే నీకు వికాసం ! ఆ విశ్వేశ్వరుదే నీ గమ్యస్థానం !

కాకుమాను విన్నయ్య, బి. కామ్. (ద్వితీయ)

'మగవారై యుండి మీరే ఇంత కంగారు పడితే ఎలా? ఏం భయం లేదు. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను' అంటూ లోపలి కెళ్లి పోయింది.

మోహన్ పిచ్చివాగిలా అటూ ఇటూ తిరుగుతున్నాడు. మోడుబారిన హృదయాలతో ఎడారిలో దారి కానక నడుస్తూ ఒయాసిస్సు కనపడిన వానివలె 'శిశువు ఏడ్పు' వినిపించగానే అంతులేని సంతోషం పొందాడు.

లలితకు కవలపిల్లలు కలిగారు అందుకే కష్టమయింది. ఒకఆడ, ఒకమగ, లలిత సంతోషానికి అవధుల్లేక పోయాయి. డాక్టరు పత్యం అది, జాగ్రతగా తీసుకోమని చెప్పి డిస్చార్జి చేసింది. లలిత పట్టపగ్గాల్లేని ఆనందంతో యింటికి వచ్చింది.

'దేవుడికి ఒకహృదయం ఉంటుంది. మన కోరిక తీర్చాడు. ఈ యిద్దరూ నా రెండు కళ్ళు' అనడంతో అంది లలిత.

'అప్పుడేమన్నావ్?' అంటూ ప్రశ్నించాడు. మోహన్.

'ఏదో అన్నాను లెండి. మన కుటుంబంచూస్తే చాలా సంతోషంగా ఉందండి.

'కుటుంబ నియంత్రణ అమలు జరిపితే అధిక వ్యయాన్ని అరికట్టవచ్చు. అదల్లావుంచు. ఇప్పుడు నాకొచ్చే జీతంతో వీరిద్దరిని మంచి చదువులు చదివించి వైభోగంగా పెళ్ళి చెయ్యొచ్చు ...'

నవ్వుతూ అతనివంక చూసింది లలిత.

కె. వి. యల్. నరసింహశాస్త్రి, జూనియర్ ఇంటర్.

# "నీ గమ్యస్థానం"

ఏది నీ గమ్యస్థానం? మరి నీ వెక్కడ కెళుతున్నావ్?
భీరువు వలె జంకుతావెందుకు? ధైర్యం పుంజుకో
సినిమాలు, సిగరెట్లే నీ జీవిత లక్ష్యంగా భావించావ్
చదువు సంధ్యలు వినయ విధేయతలు కాలతన్నావ్
పరువు, ప్రతిష్ఠలు పూర్తిగా భగ్నం చేసికొన్నావ్
నిరాశా, నిస్పృహలతో చిక్కి శల్య మవుతావెందుకు?
ఉన్ననాడు చేయి జారావు! అతిగా నోరుకూడా జారావ్!
లేనినాడు చేయి చాపావు? సిగ్గు విడచి బతిమలాడావ్!
క్లబ్ కబుర్ల రాయుళ్ళ వల్లోపడి చెరుపు కొని తెచ్చుకొన్నావ్?
అందువల్లనే ఈ మధ్య అంతగా మారిపోయావన్న మాట!
చెడుకాలం దాపురించిన నాడు చెప్పినా వినపడదు కదా!
ఏది నీ గమ్యస్థానం? మరి నీ వెక్కడ కెళుతున్నావ్?
గడచి పోయిన జీవితాన్నే స్మరిస్తూ, దుఃఖించడం దేనికి?
జేబులో చిల్లిగవ్వ లేనప్పుడలా కూర్చుంటే భవిష్యత్తెలా?
కేరింతలు గొట్టే ఆ యాకాశ పక్షుల పోషకుదెవరు?
అందం ఆనందంతో నిండియున్న ఆ ప్రకృతిని పరికించు.
ఎంతవరకు మనస్సు స్థిమిత పరచుకుంటే అంత మంచిది
వయస్సు పెరిగిన కొద్దీ విజ్ఞానం కూడా పెంచుకోవాలి బ్రదర్!
ఏటికి ఎదురీదటం లాంటిదీ మానవబ్రతుకు తెలిసికో
బ్రతికి సాధించాలి గాని, చచ్చి ఏమి సాధించలేవు సుమా!
ఆ రనాదముల నాలించే ఆ భగవంతు డున్నాడు గదా!
నీ విశ్వాసమే నీకు వికాసం! ఆ విశ్వేశ్వరుదే నీ గమ్యస్థానం!

కాకుమాను విన్నయ్య, బి. కామ్. (ద్వితీయ)

# చల్లని చీకటి (శ్రవ్యనాటిక)

[ పావు నిమిషం పాటు హోరుమంటూ గాలివీచి క్రమంగా ఫేడవుట్. గాలి తగ్గడం ప్రారంభించినప్పట్నించి ]

1వ గొంతు : అబ్బబ్బా .... లోకానికేదో ముంచుకొచ్చినట్లుంది .... ఇందాకటి నుంచి - చూస్తున్నాను. ఒకటే హోరుగాలి.

(గాలివీచిన పెద్దచప్పుడు)

తగినట్టే వుంటుంది. అంతలోనే ఎవరో తరుము కొస్తున్నట్లుగా రయ్యన వీస్తుంది. (క్షణంవిరామానంతరం) ఇప్పుడు టైమ్ఎంతయి వుంటుందో ? సుమారు ఎంతయిందో 9,10 11,12,13 .... అబ్బే కాదు .. (ఆగి) ఊహుఁ....చెప్పుకోవడం కష్టం. ఎంతయితేనేమిటిగానీ ఈ చలిగాలికి తట్టు కోవడం చాలా కష్టంగా వున్నట్లుంది....కాళ్ళు చేతులు చలికి బిగదీసుకుపోయాయి. అందులోనూ కన్ను పొడుచుకున్నా కనుపించని చీకటి. వెలుతురుంటే యింత బాధ వుండకపోను .... (బరువుగ నవ్వి) ఆఁ....నా పిచ్చిగానీ వెలుతురుంటే చలెయ్యదూ ?

(మళ్ళీ హోరుమని గాలి)

అబ్బబ్బా....చర్మం పగిలి పోతున్నది. ఈ దిక్కుమాలిన సత్రం కట్టించిన వాడికి తలుపులు వుంచాలన్న జ్ఞానమే లేకపోయె.

(దూరంనుండి దగ్గు వినిపిస్తుంది.)

ఒహోహో .... ఇంతసేపణ్ణించీ నేనొక్కణ్ణే అనుకుంటున్నా....నాకుతోడు మరొకడున్నాడు.... సరిసరి .... మంచికాలక్షేపం. ఏమండోయ్.

2వ గొంతు : (దగ్గుతాడు చలికి వణికినట్లు .... ఒహోహో అంటూంటాడు)

1వ గొంతు : నిన్నేనయ్యోయ్ ?

2వ గొంతు : ఏమిటి (బిగ్గరగా)

1వ గొంతు : ఎక్కడున్నావయ్యా స్వామి ?

2వ గొంతు : ఇక్కడే....ఇక్కడున్నాను.

1వ గొంతు : నాయనా ! ఈ కారు చీకట్లో ఇక్కడకూ అక్కడకూ పెద్ద భేదం కనిపించడం లేదు.

2వ గొంతు : కనుపించదు.

1వ గొంతు : ఎంచేతంటావ్ బాబూ ?

2వ గొంతు : నాకు తెలీదు. నన్ను విసిగించకు

1వ గొంతు : ఏం ? నిద్ర పోతావా ?

2వ గొంతు : ఎందుకు నాయనా ? .. నీకా వివరాలన్నీ ?

1వ గొంతు : మరేంలేదు. ఈ ఘోరమైన చలిలో నీకెలా నిద్ర పడుతుందో తెలుసు కుందామనుకుంటున్నా దాని దుంపాతెగ .... ఇందాకణ్ణించి ప్రయత్నించినా నాకు కళ్ళు మూతలు పట్టంలేదు.

2వ గొంతు : నాకూ అంతే

1వ గొంతు : మరింకేం నాయనా ! ... పిచ్చాపాటి మాట్లాడు కోకుండా.... .... ....

2వ గొంతు : గమ్మున నిద్రపోదాం.

1వ గొంతు : ఈ చలిగాలి ఘోరంగా వుందికదూ ?

2వ గొంతు : నిజమే. కానీ మాట్లాడుతుంటే తగ్గుతుందంటావా ?

1వ గొంతు : తగ్గినా, తగ్గకపోయినా, మాటల సందడిలో పడి చలి విషయం మరచిపోతాం. ఏమంటావ్ మరి ?

2వ గొంతు : కాదు.

1వ గొంతు : ఇప్పటికీ నీ పేరేమిటో చెప్పావు కాదు. ఏమిటబ్బాయ్ ?

2వ గొంతు : ఏదో వోపేరు....వల్లకాట్లో రామరుద్రాయ్ !

1వ గొంతు : భేషూ ! అయితే నిన్ను రుద్రయ్య అని పిలుస్తాను. చూడు రుద్రయ్యా....

2వ గొంతు : ఏం చూడను ? నేను నాకే కన్పించకపోతుంటే !

1వ గొంతు : అవునవును. విను రుద్రయ్యా.... .... అన్నట్లు నా పేరు చెప్పాను గాదు ?

2వ గొంతు : నాకు వినాలనీ లేదులే....

1వ గొంతు : అయినా చెబుతాను విను. నీ పేరేమి టన్నావ్? రుద్రయ్య కదూ....? యమకంగా కూడా వుంటుంది. నా పేరు భద్రయ్య.

రుద్రయ్య : సరె.......

భద్రయ్య : రుద్రయ్యా.... ఈ పాడుబడ్డ సత్రంలో ఇంత సేపణ్ణించి నేనొక్కణ్ణే ననుకుంటున్నా....

రుద్రయ్య : అనుకో.

భద్రయ్య : అనుకొంటుంటే ఎంతభయం వేసిం దనుకున్నావ్? గుండెలవిసి పోయాయంటే నమ్ము. అందులోనూ, ఈ దిక్కుమాలిన చలొకటి పుస్తకాల్లో రాస్తూంటారు.... చూశావు? హిమప్రళయ మని, అలాంటిదేదో వచ్చిందేమో ననిపించింది.

రుద్రయ్య : వచ్చినా బావుణ్ణు .... ఈ కుళ్ళంతా నశించి పోతుంది.

భద్రయ్య : రుద్రయ్యా. లోకంమీద నీకు చాలా కసిగా వుందికదూ?

రుద్రయ్య : ఏమంటే ఏంలాభం? అది తీర్చు కునే అవకాశం లేనపుడు?

భద్రయ్య : అనుకున్నప్పుడల్లా అవకాశం రాదు రుద్రయ్యా ....

రుద్రయ్య : అవును.

భద్రయ్య : అందుకోసం ఒక్కోసారి ఏళ్ళ పర్యం తరము ఎదురు చూడవలసి వుంటుంది. ఒక్కోడికి జీవితంలో అలా కసి తీర్చుకునే అదృష్టముండదు.

రుద్రయ్య : అలా వుండకపోవడంకన్నా దుర దృష్టంనువ్వు వహిస్తావా?

భద్రయ్య : నాకూ వుంది కసి .... కానీ ఏంలాభం?

రుద్రయ్య : అయితే మనిద్దరం ఒకే కోవలో వాళ్ళమన్నమాట. అయితే నీ విషయం ఏమిటి నాన్నా ....?

భద్రయ్య : ముందు నువ్వు ప్రారంభించు

రుద్రయ్య : నా విషయానికి ప్రారంభం .... అంతం .... అంటూ లేవు. ఎందుకు లెండి .... అవన్నీ జ్ఞాపకం చేసుకొని మనస్సు పాడుచేసు కోవడం?

భద్రయ్య : (అనుమానంగా) ప్రేమ గొడవకాదు గదా ....కొంపదీసి?

రుద్రయ్య : అరె ....? ఎలా కనుక్కున్నారు? నిజమేసుమండి ....

భద్రయ్య : సరే నా కథను నేను మొదలెడతాను. నువ్వు కొనసాగించు నువ్వోఅమ్మాయిని గాఢంగా ప్రేమించావ్ గదూ ....

రుద్రయ్య : క్షమించండి. దానికి గాఢంగా అన్న మాట ఎంతమాత్రం చాలదు ఎంతగా ప్రేమిం చానంటే. ఆ అమ్మాయితప్ప, నాకీప్రపంచంలో యింకేదీ అవసరమనిపించలేదు. ప్రతిక్షణం నావెం టనే వుండి, నన్నేదో మత్తులో ముంచుతున్న ట్లుండేది. (ఆగి) ఏం.. వింటున్నారా?

భద్రయ్య : ఆఁ హాఁ..

రుద్రయ్య : సన్నగా, పొడుగ్గా రివటలా వుండేది. చిన్ననోరు, తెల్లగా, తెలివిగా, తళతళలాడే కళ్ళు పచ్చగా కొండల వెనుక పెరిగే, సాయంత్రం మబ్బులా, గడ్డిలోని, నేవళంలా . . ఎంత బాగుండే దనుకున్నావ్, రెండు సంవత్సరాలు ఆమె కోసం తపించాననుకో...

భద్రయ్య : అయినా ఆవిడ నీకు దక్కలేదు కదూ?

రుద్రయ్య : నా కోర్కెలన్నీ నట్టేటిలో ముంచింది. నా కలలన్నీ కాలి బూడిద రాసులై పోయాయి. (క్షణమాగి) భద్రయ్యగారూ ! కవిత్వం మాట్లాడుతున్నానా? (ఆవేశంగా)

భద్రయ్య : ఆఁ....

రుద్రయ్య : అందమయిన ప్రతి ఆడదాని హృద యమూ అందంగా వుంటుందను కోవడం తప్పు గదూ?

భద్రయ్య : చాలాతప్పు. కానీ ప్రేమించిన వాడు అలా అనుకోక మానడు.. ఆశాభంగం పొందకా మానడు.

రుద్రయ్య : బాగా అన్నారు... నేను ఆశాభంగాన్ని పొందాను. నన్ను నిలువునా అన్యాయం చేసి ఆవిడ నాకు దూరమయింది. రెండేళ్ళపాటు కలిసి మెలిసి తిరిగిన స్నేహమంతా క్షణంలో కాల దన్నింది.

భద్రయ్య : ఆడదానికి బొత్తిగా హృదయం లేదు. బ్రదర్! ఏమంటావ్?

రుద్రయ్య : పూర్తిగాఏకీభవిస్తున్నాను.హృదయమే వుంటే నన్నిలా అన్యాయం చేస్తుందంటారా?

భద్రయ్య : పిచ్చివాడా....నువ్వింకా దొడ్డిగుమ్మం

దగ్గరే వున్నావ్ ? నాతో పోల్చిచూస్తే నువ్వు చాలా అదృష్టవంతుడివి కాదుటోయ్.

రుద్రయ్య : కాదనుకుంటాను.

భద్రయ్య : నీ కింకా ఆవిడతో పెళ్ళి, పెటాకులు కాలేదు. ఆవిడ కోసం నువ్వేం త్యాగం చేశావో నాకు తెలీదు కానీ.... నేను మాత్రం నా భార్య కోసం చాలా కోల్పోయాను. వేల రూపాయల కట్నాన్ని చేచేతులా వదులుకున్నాను. ఎన్నెన్ని విధాల చెప్పినా వినిపించు కోకుండా ఆ పెళ్ళి చేసుకున్నాను. ఈ పెళ్ళితో నా వారందరికీ దూరమయ్యాను.

రుద్రయ్య : ఆవిడిప్పుడు....

భద్రయ్య : నాది కాకుండా పోయింది భాయీ ! ఆమె నన్ను నిలువునా మోసగించింది.

రుద్రయ్య : అసలు ఆడజాతే అటువంటి దనుకుంటాను.

భద్రయ్య : తప్పకుండా.... (ఆగి) మిస్టర్ .... కొంతకాలానిగ్గానీ నాకు సంగతి తెలిసింది కాదు ఆవిడ నా దగ్గరున్నా మనస్సు ఇంకెక్కడో వుండేది. ఆవిడ పెట్టెలో ప్రియుడు రాసిన వుత్తరాలున్నాయి

(దూరంగా పొడిదగ్గు వినిపిస్తుంది.)

రుద్రయ్య : ఎవరో వస్తున్నట్లుంది కదూ ?

భద్రయ్య : కనిపించడంలేదు, వినాల్సిందే.

రుద్రయ్య : ఖర్మం.. ఇక్కడా మనకీ ఆడవాళ యాళం తప్పలేదు.... వినండి.... గాజులు చప్పుడవుతున్నాయి గదూ !

భద్రయ్య : ఇస్సో.... మాట్లాడకండి.... మరో మగవాడు కూడా వెంట వున్నట్లుంది.

(దూరం నుండి క్రమంగా దగ్గరౌతూ)

స్త్రీ : ఎంత శ్రమపెట్టాను నాన్నా . నిన్ను. ?

పురుషుడు : ఎక్కడో త్రోవ తప్పాం తల్లీ .... అందుకే ఇన్ని అవస్థలు. ఇక్కడెక్కడో పాడుబడిన సత్ర మొకటుండాలి. (ఆగి) ఇదుగో.... ఇక్కడే.... ఇదే.... ననుకుంటా. ఈ రాత్రి యిందులో తలదాచుకొని....

స్త్రీ : నాన్నా !

పురుషుడు : ఏమిటి తల్లీ ....?

స్త్రీ : వారు ఒప్పుకుంటారంటావా? నాన్నా?

పురుషుడు : నేనేం చెప్పనమ్మా ! ఏ నాటికైనా ధర్మం గెలుస్తుంది తల్లీ !

స్త్రీ : ఆరు నెలల నుండి అన్ని ఉత్తరాలు వ్రాశాం గదా ! ఒక్క దానికీ జవాబు రాయని మనిషి ....?

పురుషుడు : వెళ్లి అడుగుదాం. నీ కోసం ఆయన కాళ్లు పట్టుకుంటాను. నా చర్మంతో చెప్పులు కుట్టిస్తాను. ఇంతకన్నా నేనేమి చేయనమ్మా.......? చెప్పు........?.......?

స్త్రీ : (బిగ్గరగా) ఏమిటి నాన్నా............ ఆ మాటలు........?

పురుషుడు : నీ సుఖం కన్నా నాకు కావలసిందేమీ లేదు తల్లీ ! నీ మంచితనం నాకు తెలుసు........ కానీ........ఈ............

(హోరుమని గాలివీచి మాటలు విన్పించవు)

స్త్రీ : చాలా చలిగా వుందినాన్నా ! పోనీ ఇలా లోపలికి రాగూడదు ?

పురుషుడు : కన్ను పొడుచుకున్నా కనుపించడం లేదు. ఉండమ్మా ! అగ్గిపుల్ల గీసాను.

(అగ్గిపుల్ల గీచిన ధ్వని)

స్త్రీ : ఇక్కడేదో తుక్కుచాలావుంది. మరో పుల్ల గియ్యి నాన్నా....కాస్త చలిమంట వేసుకుందాం.

(మరో పుల్ల గీచిన చప్పుడు)

పురుషుడు : ఈ చలిగాలికి వేళ్ళన్నీ కొంకరుపోయాయి... నువు కొంచెం ప్రక్కకు తప్పుకో తల్లీ.... చలిమంట వూదాం .... ఉఫ్....ఉఫ్.... ఉఫ్....ఉఫ్

స్త్రీ : ఇటువేపురా నాన్నా .... మరీ పొగంతా నీ వైపుకే వస్తోంది. (గుండెలవిసిపోయేలా.... బిగ్గరగా) నాన్నా....నా...న్నా....

పురుషుడు : (బిగ్గరగా) ఏమిటమ్మా....? ఆఁ.... ఎవరునువ్వు ?

భద్రయ్య : నువ్వు వెతకబోతున్నవాణ్ణి; మీరు కనుపించకుండా, మీ పాపిష్టిముఖాలు మళ్ళీ చూడకుండా ఎటన్నా పోదామనుకున్నాను. మళ్ళీ నా కిక్కడ దాపరించారు.

స్త్రీ : ఏమండీ....?

భద్రయ్య : నోరుముయ్...ఛగిడీ, నువ్వు బ్రతికు

న్నంతకాలము నాకు మనశ్శాంతిలేదు. అందుకనీ. .

పురుషుడు : బాబూ ! బాబూ ! తల్లీ ! !

స్త్రీ : (ఎవరో గొంతు నొక్కుతున్నట్లు) నాన్నా....నా ..న్నా....

భద్రయ్య : ఈ క్షణంతో నీకు నీ నాన్నకూ సరి ..

స్త్రీ : (బాధగా)అబ్బ .. విడువ్....విడువ్ ..

రుద్రయ్య : కాదు విడువను నీ కోసం నేను ఇంత కాలంగా వెతుకుతున్నాను.

స్త్రీ : మోహన్....మోహన్....

రుద్రయ్య : నువ్వుండు భాను....

స్త్రీ : నా మాట వినవా మోహన్ ?

భద్రయ్య : నీ పేరు మోహనా ?

రుద్రయ్య : నీ పేరు విశ్వం కదూ....?

భద్రయ్య : అవును ఇందాక నీతో చెప్పితినే, భార్యని .. ఇదిగో ఈవిడే....నీకు తెలుసునను కుంటాను.

రుద్రయ్య : తెలుసు .... బాగా తెలుసు రెండు సంవత్సరాలపాటు తెలుసు.

భద్రయ్య : (అనుమానంగా) అయితే....

రుద్రయ్య : అవును ..

భద్రయ్య : ఆ వుత్తరం రాసింది నువ్వేనా ?

పురుషుడు : నాయనా....నా మాట విను ... జరిగిందానికి మన్నించి—

రుద్రయ్య : జరిగిందేమీ లేదుకూడా....విశ్వంగారు ....అరె భద్రయ్య గారు....ఇందాక మీ కో విషయం చెబుదా మనుకొని మానేశాను....ఇదీ.... నేను చేసిన పొరపాటు. రెండు సంవత్సరాల స్నేహాన్ని పురస్కరించుకొని భానును నన్ను పెళ్ళాడమని అడిగాను... ఇంకా చెంపమీద గుర్తు లేదు. ఆఖరి సారిగా వుత్తరం రాశాను.

భద్రయ్య : చూశాను. చివర నీ సంతకం వుంది.

భాను : ఆ వుత్తరమే యిన్ని అనర్థాలకు దారి తీసింది. మోహన్....పాపిష్ఠిదాన్ని చంపననన్నా చంపలేదు .కానీ....రెండు సంవత్సరాలచిహ్నంగా అదే మిగిలింది.

రుద్రయ్య : నువ్వా మాటలు అంటున్నప్పుడే అనుమానం కల్గింది. (బదరూ....భద్రయ్యా....వురఫ్ విశ్వంగారు....అయినా నేను అడ్డుకోక పోతే భానును అన్యాయంగా చంపేసి వుండేవాడివి.

పురుషుడు : ఏదో జరిగిపోయింది. నాయనా.... అందరం ఒకచోట కలిశాం....కాస్సేపు ఈ చలి మంట దగ్గర కూర్చుని హాయిగా గడిపేద్దాం.... ఏమంటారు ?

రుద్రయ్య : నా వుత్తరం వల్లనే ఇదంతా జరిగిందని తెలిసికొని చాలా విచారించాను. నీ కోసమే బయలుదేరా విశ్వం !

భాను : మోహన్....మాటలు కట్టిపెట్టు. ఆ చెత్తా, చెదారం ప్రోగుచేయి. చలిమంట తగ్గిపోతోంది.....

భద్రం : అవును (బాధగా)
ఛ....ఛ....ఎలాంటి రాత్రిది.

(హోరుమని గాలి చప్పుడు)

ఎస్. జె. ఆర్. శాస్త్రి,
బి. కాం. (తృతీయ)

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగుఁదా
నొరులకు నవి సేయకునికి
పరాయణముపరమ ధర్మ పథములకెల్లన్.

—తిక్కన

# గోపరాజ మహాకవి - కవితా విశేషములు

"సర్వజ్ఞుడు కానివాడు సత్కవి యగునే"
అనే భావముతో కావ్యములను, విజ్ఞానసాగరములుగా రచించెడి సంప్రదాయమును ప్రవేశపెట్టిన మహా కవులలో కొరవి గోపరాజు కనిష్ఠికాధిష్ఠితుడు.

గోపరాజు 16వ శతాబ్ది వాడు. ఈతని గృహ నామము కొరవి. ఇతడు నియోగి బ్రాహ్మణుడు. ఆపస్తంబ సూత్రుడు. హరితసగోత్రుడు. ఇతని నివాసము వేముగల్లు. తండ్రి కసవరాజు. తల్లి కామాంబిక.

గోపరాజు "సింహాసనద్వాత్రింశిక" యను పంద్రెండాశ్వాసముల పద్య కావ్యమును రచించి తిక్కన వలెనే హరిహర నాథునికే అంకితమునిచ్చెను. ఇందులో విక్రమార్కుని సింహాసనము పై నున్న ముప్పది రెండు బొమ్మలు చెప్పిన కథలను పంద్రెండాశ్వాసములలో సరసోక్తిగా వర్ణించినాడు. తన కావ్యములలో హరిహరులను విడివిడిగా ఒకసారి దేశబద్ధములతో, మరొకసారి తద్భవములతో వర్ణించినాడు. కావ్యములో అక్కడక్కడ హరిహరస్తుతులను, చేసెను. ఇతర దేవతలను గూడ చమత్కారముగ, సున్నితముగ, హాస్యసంభరితముగ స్తుతించినాడు.

గంగను స్తుతించుటలో నున్న వ్యంగ్యము మనకు ఈ క్రింది పద్యము వలన తెల్లమగును.

"ఒకని యడుగు జేరి యొకని యౌదలనెక్కి
యొకని వెంటవచ్చి యొకని గలిసి
వెడలిపారితనుచు విందుమట్లయ్యు నీ
జీవనంబు లోక పావనంబు

[సింహా, 6 12]

గంగ విష్ణు పాదమున జన్మించి, శివుని శిరస్సునెక్కి భగీరథుని వెంట వెళ్ళినది. ఈ పురాణకథను కవి పై విధముగ చమత్కరించినాడు.

ఎంతటి మలినుడైనా గంగవల్ల పవిత్రుడౌతాడని శివుణ్ణి ఉదాహరణగా చూపించినాడు

"కామునిగాల్చి బూదిదను గంధముగా గొని యెద్దునెక్కుచుం
బాములతో లు నెమ్ములు గపాలములుందన మేని సొమ్ముగా
గాముల గూడియాడుచును గాడు గృహంబుగ నున్నవాడు గం
గామృత మౌదలం జిలికినంత సదాశివుడయ్యెనెల్లెడన్'

[సింహాసన 6.8]

గంగానదిలో మునిగితే చలి ఎందుకు వేయదో ఈ క్రింది పద్యం వివరించగలదు.

"మలినుడు మెగడిగిన ని
ర్మలుడౌటది చెల్లు లోకమాతా నీలో
దల దడిపిన జలి లేదని
వెలయుట యీహరుని నుదుటి వేడిమిజుమ్మీ"

[సింహాసన 6 11]

భావాలలో వ్యంగ్యమే గాక బంధకవిత్వముగూడా గోపరాజు చూపించెను. ఒక పేదబ్రాహ్మణుడు విక్రమార్కుని వద్దకు తన కుమార్తెను తీసికొని వచ్చి యీ విధముగా స్తుతించెను:

"రాజ్యంబు వదలక రసికత్వమెడలక
జయశీలముడుగక నయము చెడక
దీనుల జంపక దేశంబు నొంపక
నిజముజ్జగింపక నేర్పుగలిగి,
విప్రుల జుట్టాల వెన్ను సొచ్చిన యట్టి
వారిని గొల్చిన వారిప్రజల
హర్షంబుతో గాచి యన్యాయ ముడుపుచు
మున్ను జెప్పిన రీతి జెన్ను మీరి
చేత లొండులేక పాత్రల విడువక
యశము కలిమి తమకు వశము గాగ
వసుధ యేలు రాజ వర్గంబులోన న
నయ్యాది విష్ణుమూర్తి వంద్రునిన్ను.

(సింహాసన 7-75)

ఈ సీస పద్యములోని ప్రతిఅర్ధపాదముయొక్క మొదటి అక్షరములను చదువు కొనినచో "రాజా ; దీని వివాహము చేయవయ్యా :" అనే విన్నపమును బ్రాహ్మణుడు చేసినట్లు గోపరాజు తన పద్యములో బంధించి చూపించినాడు. ఇందు గోపరాజు తన కుల వ్రతాన్ని నియమబద్ధంగా పేద బాపని మూలమున

# ROLL OF HONOUR

**1970-71**



C. NIRMAL KANTH,
*Chairman, Students' Society.*
'**Service**' is his motto.



R. V. SARAT MOHAN PRASAD,
*Secretary, Students' Society,*
A Seasoned Actor.



C. DURGADEVA KANWA,
won the Capt. Venkaiah Gold Medal for the best Science Student of the year.



K. BHEEMESHWARA RAO,
won the Fr. Devaiah Memorial O.B.A. Scholarship. Outstanding debater in English and Telugu.



P. KANNA RAO,
General Captain and N. S. C. Leader



Cdt/Cpt. L. RAJARAM,
took part in the
**Republic Day Parade in Delhi.**



B. GOVINDA RAJULU,
won the 'Meritorious Service Award' for the year.



S.U.O. T. BHEEMESWARA RAO,
took part in the
Republic Day Parade in Delhi.

# THE MEN WHO BROUGHT US LAURELS



K. KALYAN and K. BHEEMESWARA RAO, winners of the P. R. Govt. College Trophy for English Debate, Kakinada.



SIMHADRI and VIJAYA PRABHAKAR, winners of the Noble College Cup for English Debate, Bandar.



V. T. M. PRASAD and C. V. SHIVARAM, winners of the Chirala College Trophy for English Debate.



N.J.P. NARAYANA and K. BHEEMESWARA RAO, winners of the P. R. Govt. College Trophy for Telugu Debate, Kakinada.



MAHESH, SHIVARAM, PRAHLAD and PRABHAKAR, winners of the Loyola Trophy for Quiz.



G. MANOHAR and V. T. M. PRASAD, winners of the C. R. R. College Cup, Eluru, for English Debate.



Dr. W. Burghall, the Quiz Master



# INTER-COLLEGIATE QUIZ CONTEST



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA





Bheemeswara Rao and Vijaya Prabhakar, winners of the Narasimha Rao Shield

*Best Speakers:*

Miss Sabita of Maris Stella & Bheemeswara Rao of A.L.C.

*Second Best:*

K. V. Babu of Gudivada.



Inter-collegiate Debate conducted by the O. B. A.







Mr. M. V. RAJAGOPAL, I.A.S., *Joint Secretary of Education, Andhra Pradesh, addresses the delegates to the Seminar on Intermediate Course, organised by the Staff Association of Andhra Loyola College.*



STUDENT COUNCIL

వ్యక్తము చేసినాడు.

బమ్మెర పోతన వలె గోపరాజు కూడా సహజ పాండిత్యప్రతిభ గలవాడు. రసభావములు ముప్పిరి గొనునట్లు ముప్పదిరెండు బొమ్మల కథలు పన్నెండు ఆశ్వాసములలో బంధించినాడు. ప్రథమాశ్వాసములో కథావతారిక గలదు. రెండునుండి పదకొండవ ఆశ్వాసము వరకు మూడేసి కథల చొప్పున ముప్పయి చెప్పినాడు. చివరి ఆశ్వాసములో రెండు బొమ్మల కథలు చెప్పెను. ఈ పన్నెండు ఆశ్వాసములలో తన సర్వజ్ఞత తెల్లమగునట్లు కవి అనేక వర్ణనలు, చమత్కారములు గుప్పించినాడు.

మొదటగా పద్మిని మొదలైన స్త్రీ జాతులను వర్ణించెను. ఈ క్రింది పద్యముల వలన ఈయన చేసిన విద్యా ప్రశంస మనకు తెలియ గలదు.

క॥ "పరులకు సోదరులకు భూ
పరులకుఁ గొనరాదు సర్వవశ్యముతా నె
వ్వరికిచ్చినఁ గోటి గుణో
త్తర వృద్ధి భజించు విద్య తనధన మెపుడున్"

క॥ "పరభూమికి జనుచోఁ ద
స్కరులకు నగపడదు ప్రేఁగుగా దెచ్చట నె
వ్వరినైన హితులఁ జేయును
ధరలో మఱి విద్యఁబోల ధనములుగలవే"

ఇవి భర్తృహరి శతకములోని "విద్య నిగూఢ గుప్తమగు విత్తము........అను పద్యమును తలపింప జేయుచున్నది.

స్త్రీ కి గల పర్యాయ పదములు మనకిచ్చట లభింప గలవు.

సీ॥ ఎలనాగ తొయ్యలియింతి ముదియ నాతి
ప్రోయాలు పొలఁతుక పువ్వుఁబోణి
చెలువయుఁ గలకంఠి చేడియ నెలఁతుక
మగువ మెరుఁగుబోఁడి మచ్చెకంటి
యుగ్మలి యాబిడ యువిద వాలుంగంటి
యన్ను చిగురుఁబోణి యతివపడఁతి
లేమ క్రాలంటియుఁ జామ పొలఁతి కొమ్మ
తీఁగఁబోడి మడఁతి తెఱవబోటి
వెలఁది ముదిత గొంతి మెలఁతుక పడఁతుక
నెలఁత యిగుఁరుబోఁడి తలిరుఁబోఁడి
యనఁగ సతుల పేళ్ళు తెలుఁగున నలువది
వెలయుచుండు విట్లు విక్రమార్క ।

వీనినే గాక వసంత వర్ణన, బంధ కవిత్వము, సాముల రకాలు, పుణ్యతీర్థములు, సప్త సంతానములు, ఇంద్రజాలము, వితంతుధర్మములు, జూదము, చదరంగము, అరవై నాలుగు కళలు, మొదలగు వివిధ విషయములను సందర్భోచితముగ మనకు; విసుగు పుట్టకుండ చెప్పుటలో ఆయన గొప్పదనము మన కవగత మవుతుంది.

కవిత్వ విషయమున బమ్మెర పోతనకును, గోపరాజునకును పోలిక లున్నవి.

భాగవతములోని ఈ క్రింది పద్యమును పరిశీలింతము.

మ॥ నిరయంబైన నిబంధమైన ధరణీనిర్మూలనంబైన దు
ర్మరణంబైనఁ గులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో
హరి యైనన్ హరుఁడైన నీరజభవుండభ్యాగతుండైన నా
దిరుగన్ నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్య వేయేటికిన్"

(భాగవతము ౮-౫౯౨)

ఇట్టి పద్యమే "సింహాసనద్వాత్రింశిక" లో గూడ కలదు.

ఉ॥ మేరువు సంచలించిన సమీరుడు నిల్చిన భూమి గ్రుంగినన్
దారకలెల్ల డుల్లిన సుధాకరుఁ డగ్ని కణంబు లొల్కిన
న్వారిధు లింకిన న్నభము వ్రాలిన భానుఁడు చల్లనైన నం
భోరుహసూతి దప్పినను బొంకదునే మును పాడి క్రమ్మరన్

(సింహాసన ౨ ఆ-౧౯౯)

వేములవాడ భీమకవి కవిత్వము నందీ కవికి ఎక్కువ అభిమాన మున్నట్లు స్పష్టమగుచున్నది. అతనిని ప్రత్యేకముగా ఒక పద్యమున స్తుతించుటయే గాక కవిత్వమున తప్పులు పట్టునట్టి కుబుద్ధుల స్వభావమును తెల్పు సందర్భమున గూడ భీమకవినే స్మరించి యున్నాడు.

క॥ లేముల వాడక ఋచియై
లేషుల వాదం బరించు లేములవాదం

దా మెరసిం భీముని నుత
భీముని బల భీముని మత భీముని దలంతున్

ఉ॥ భీమన పద్యమన్నఁ గడుప్రీతి వహించుచు మేలు మేలు నా
నేమిది చెప్పినార మన నిక్కమే ప్రాసముం గూర్చినాడ వౌ
నేమిది కాదు దీనివడి కిక్కడి కర్థ మిదెట్టి దీగణం
బేమని పెట్టినాడ వనియెగ్గులు వట్టుఁ గుబుద్ధి పెద్దన్

గోపరాజు కవి పట్టపు రాజు. ఉచితార్థకళారాజితుడు. ఇటువంటి వారిని రాజు చేబడితే రాజ్యము కాదే అనినాడు.

"ఏ జనులకైన సద్గుణ
యోజితులై భావమెరిగి యుచితార్థకళా
రాజితులగు కవిరాజుల
రాజులు చేబట్టిరేని రాజ్యము గాదే?"

[సింహాసన 1.29]

కాని ఇతడే రాజునూ ఆశ్రయించక చక్కనికవితాస్సామ్రాజ్యమునే ఏలుకొనినాడు 'సుకవితా యద్యస్తి రాజ్యేనకిమ్' అను నానుడి ఇతని యందు సర్వదా సర్వథా యన్వర్థము.

ఇతడు గొప్ప రాజనీతిజ్ఞుడు కథాసందర్భమున జెప్పబడిన నీతిపద్యముల నేర్చి కూర్చినచో అది యొక నీతి బోధక గ్రంథమగునని వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు సింహాసనద్వాత్రింశికపీఠిక యందు వ్రాసియున్నారు. చక్కని యుపమానములతో నా పద్యములు హృదయానందకరములై యలరారు చుండును. జ్యోతిష్యము, సాముద్రికము, ఛందస్సు అలంకారము మొదలగు శాస్త్ర విషయములను సందర్భాను సారముగా ఆయా కథలందు అవకాశమును గల్పించుకొని తెలిపి యున్నాడు.

గోపరాజు కావ్యములోని వర్ణనలను బట్ట ఆ కాలమునాటి ఆచారవ్యవహారములను సవిస్తరముగా తెలిసికొనవచ్చును. సాంఘికచరిత్ర రచనకు ఉపయోగపడు రసవత్ కావ్యములలో గోపరాజు కావ్యము ఒకటి యనుట నిర్వివాదాంశము.

రావి రమేష్‌బాబు,
బి. యస్సి. (తృతీయ)

తనిసిరే వేల్పు లుదధిరత్నములచేత
వెఱచిరే ఘోరకాకోల విషముచేత
విడిచిరే యత్న మమృతంబు వొడము దనుక
నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు

—ఏనుగు లక్ష్మణకవి

# పాప

గంట కొట్టిన పావుగంటకు బండి స్టేషనులో కొచ్చి ఆగింది. స్టేషనుకు ఫర్లాగు దూరంలో నున్న నేను గబగబా పరిగెత్తుకుంటూ వచ్చి, టికెట్టు కొన్నాను గార్డు విజిల్ వేసి వచ్చజెండా ఊపాడు బండి కదులుతుండగా గబుక్కున ఓ సెకండ్ క్లాసు పెట్టెలో దూరాను. "అబ్బబ్బ! ఈ కాలపు కాలేజీ పిల్లలు మరీ దుడుకుగా తయారవుతున్నారమ్మా! ఏంజేస్తాం కలికాల మహత్యం?" అని గొణుక్కుంటున్నారొక బామ్మ గారు. తన సీటుకు జేరగిలబడి నాగురించి. నాలో నేనే ఆవిడ చాదస్తానికి నవ్వుకున్నాను బెడ్డింగు గుమ్మం దగ్గరే ఉంచేశాను నెమ్మదిగా అందరి కాళ్ళనూ దాటుకుంటూ సీటుకోసం వెతుకుతూ కంపార్ట్ మెంట్ లోపలిదాకా వెళ్ళాను ఎక్కడా సీటు కనిపించక పోయేసరికి అక్కడే నుంచున్నాను. చిన్న సూట్ కేస్ చేత్తో అలాగే పట్టుకొని నా ఎదురుగుండా ఉన్న సీట్లో ఒక ముచ్చటైన ఫామిలీ కూర్చొని ఉంది. ఫామిలీ అంటే ఆ విడేం సంతానలక్ష్మి కాదు. ముచ్చటైన యువజంట వారిద్దరిమధ్యా ఎఱ్ఱగా, బొద్దుగా ముద్దొస్తున్న మూడేళ్ళ పాపాయి. వాళ్ళిద్దర్నీ చూస్తుంటే మా అన్నయ్య, వదినలు జ్ఞాపకం వచ్చారు. ఆ పాప మాత్రం నాకు భలే నచ్చింది. చక్కని లేత లేత చేతులు, అప్పుడే వస్తూన్న ముద్దు ముద్దు మాటలతో అమ్మా నాన్నల మధ్య గారాలు గునుస్తోంది. ఎంత సేపని నిలబడగలను? కాళ్ళు పీకుతున్నాయి రైలు మాత్రం తనకిదేం పట్టనట్లు పరిగెడుతూంది. నేను విశాఖపట్నం వెళ్ళాలి. ఇంకా రాజమండ్రి కూడా రాలేదు.

నిడగవోలులో ఆగింది బండి. వాళ్ళకెదురుగా ఉన్న సీట్లో వాళ్ళంతా దిగిపోయారు. ఎవరో పెళ్ళికి వెళతున్నట్టున్నారు. థర్డుక్లాసు ఖాళీ లేకపోయేసరికి సెకండ్ క్లాసు టిక్కెట్లు కొని పెట్టె అంతా తమ సంసారంతో నింపేశారు. హమ్మయ్య! పెట్టెలో సగం ఖాళీ అయినట్లుంది. నేను గబగబా ఆ సీట్లో బెడ్డింగు తెచ్చి పరిచాను. సూట్ కేస్‌లోంచి ఆ రోజు కొన్న "యువ" తీసి చదవడం ఆరంభించాను. నా ఎదురుగుండా కూర్చొని ఉన్నావిడ నన్నడగటానికి సిగ్గేసి గాబోలు, వాళ్ళాయనను అడుగుతోంది. "ఏమండీ ఒకసారి యువయిమ్మని ఎదురుగుండా ఉన్నాయన్ని అడగండి. ఎవరో కాలేజీ అబ్బాయిలానే ఉన్నాడు" అని.

నేను ఆ మాటలు విని గబుక్కున కప్పించుకున్నాను. "ఏమిటండీ 'యువ' చదువుతారా? మీనా చదువుతున్నారా? భలే ఇంటరెస్టింగ్‌గా ఉంటోందండి. సర్లేండి. మీరు పుస్తకం చదువుకోండి నేను పాపతో ఆడుకుంటాను." అనగానే ఆవిడ ఆశ్చర్యపోయి మారు మాట్లాడకుండా పుస్తకం తీసుకుంది. ఆయనకేమీ తోచదని ఆయనకు గూడా ఓ పుస్తకం తీసిచ్చాను చదువుకోమని.

పాపను దగ్గర కూర్చోబెట్టుకొని కబుర్లు చెప్పుతున్నాను నేను.

"నీ పేరేమిటి పాపా చెప్పమ్మా" అని అడిగాను.

ముద్దుగా "పాప" అని చెప్పింది.

"మరి నే నెవరినమ్మా"

"అన్నాయి" అంది ముద్దొచ్చేటట్టుగా.

"ఎవరు చెప్పారమ్మా నీకు నేను అన్నాయినని"

"అమ్మ" అంది పాప.

"మరైతే నీకు నేను అన్నాయిని. నువ్వు నాకు చెల్లాయివి. అయితే నా జట్టు వదలనని ఒట్టేయి" అంటే, నా చేతిలో చెయ్యివేసి గిల్లి ముద్దు పెట్టుకొంది పాప. సంతోషంతో పాపను ముద్దు పెట్టుకొన్నాను.

సూట్ కేస్‌లోంచి నా కోసం తెచ్చుకొన్న బిస్కట్ల ప్యాకెట్ తీసి పాపకు పెడుతూంటే "ఎందుకండీ అవన్నీ, యిప్పుడేగా పాలకోవా తింది" అందావిడ.

"ఫర్లేదులేండి. పాప నా చెల్లాయిలాంటిదేగా. సరేనండి, మీరు ఎక్కడ దిగుతారో చెప్పారుకాదు" అని అడిగాను. "తుని" అని చెప్పాడాయన.

సామర్లకోటలో బండి ఆగింది. పాప మంచినీళ్ళు కావాలని పేచీ పెడ్తోంది. గబగబా పాపను తీసుకొని బండి దిగాను. పంపుదగ్గర పాపచేత మంచినీళ్ళు తాగించి, వాటర్ కేన్ నిండా పట్టాను. ఆ రెండు గంటల్లో మరింత సన్నిహితమైపోయింది, పాప నాకు. ముని రావ

డానికింకా రెండు స్టేషన్లే దాటాలి. పాప వెళ్ళిపోతోందనే బాధ మనస్సులో ఉంది. మరి ఏ నాటి అనుబంధమో యిది. పాపనడిగాను "పాపా, మరి మీ వూరు రాగానే అమ్మా నాన్నతో వెళ్ళిపోతావా? నా జట్టుంటానన్నావుగా" అని "ఉహు వెళ్ళను, నేను నీ తోనే ఉంటాను" అంది పాప గోముగా.

పాప అలా అంటుందికాని, నాతో ఉంటుందా, నా పిచ్చిగాని.

తుని స్టేషను వచ్చేసింది. గబగబా సామాన్లు దింపడంలో వారికి సహాయం చేశాను. బండిదిగి పాపనెత్తుకొని "పాపా, మరి వెళ్ళిపోతున్నావుగా, నాకో ముద్దివ్వవూ." అని అడిగాను. తియ్యటి హాయిని, ముద్దును కలిగించే ముద్దు యిచ్చింది పాప. రైలు కూతవేసింది. కంపార్ట్‌మెంట్ ఎక్కాను. పాప తన చిన్న చేతుల్తో టాటా చెపుతోంది. అలాగే కనుమరుగై పోయిందా దృశ్యం.

వెళ్ళి సీట్లో కూలబడ్డాను. ఎదురుగుండా ఉన్న సీట్లో "యువ" పుస్తకం వెక్కిరిస్తోంది, పాప వెళ్ళిపోయిందిలే అన్నట్లు. నాకు కోపం వచ్చింది. పుస్తకం మీద కాదు. మా అమ్మ నాకు ఒక్క చెల్లాయినైనా ఎందుకివ్వలేదని.

**బి. నాగేశ్వరరావు,**

ఇంటరు మీడియట్. (ద్వితీయ)

# ఎంత దూరము ?

అమ్మా ! ఆకలి! చలియైన పెట్టమ్మా !
అని ఆలపిస్తున్నాడొక బీదరికము తెలియని పసివాడు
బాబు ! ఈ నెయ్యి అన్నము తినరా !
అని బుజ్జగిస్తున్న దొక ధనికస్త్రీ మారాము చేయు బిడ్డను.
ఆకలితో నీరసించి లేవలేక పోతున్నాడొక దురదృష్టజీవి
కడుపు నిండి బొజ్జను లేపలేక చస్తున్నాడొక భాగ్యజీవి
శ్రమటోడ్చి కండలు కరిగిస్తున్నాడొక కష్టజీవి కూటికై
హాయిగ కూర్చొని జేబులు నింపుతున్నాడొక అదృష్టజీవి స్వార్థంతో.
కటిక నేలపై పరున్నాడొక పేదవాడు
ఆదమరచి నిదురపోతాడా ప్రశాంత జీవి
మెత్తని పరుపుపై పవ్వళించాడొక ధనికుడు
తాళాలు తడుముకొంటు నిద్రపట్టక చస్తాడా దురాశాజీవి.
పేదరికాన్నిచ్చినా, ధైర్యమిచ్చావు
కష్టపడమన్నావు, సుఖించమన్నావు పేదవానిని, ఓ దైవమా !
ఐశ్వర్యాన్నిచ్చినా, చోరభీతి నిచ్చావు
సుఖపడ మన్నావు, ధనార్జనతో భాగ్యవంతుని,
ఈ నిరుపేదల వ్యధకు
ఆ కలవారి సౌఖ్యానికి ఎంతదూరము ?
ఈ దూరము దగ్గరయ్యే దెప్పుడు ?
ఆ మంచి రోజులు మనము చూచే దెప్పుడు ? ?

**గుర్రాల వెంకటేశ్వరరావు**

బి. ఎస్‌సి. (ప్రథమ)

కథానిక

# బరువు బ్రతుకులు

ఇల్లంతా పెళ్లి హడావుడితో కోలాహలంగా వుంది. ఇంకా బంధువులు, స్నేహితులు రిక్షాల్లోంచి దిగుతున్నారు. అక్కడక్కడా గుంపుగా చేరిన అమ్మలక్కలు ఒకరి చెవి మరొకరు కొరుక్కుంటున్నట్లు ఏవో విని వినిపించకుండా మాట్లాడటం మొదలెట్టారు. అటే వచ్చిన సుబ్బరామయ్య వాళ్ళ గుసగుసల అంతరార్థము గ్రహించక పోలేదు. కానీ పాపం.... ఏం చేయగలడు ? బాధ పడటం తప్ప! అక్కడ ఒక్క క్షణం కూడా వుండలేక భార్య దగ్గరకు వచ్చి "మీనాక్షీ పెద్దమ్మాయిని తలచుకొంటే గుండె తరుక్కు పోతోందే....?" అని సంబాళించుకొని "త్వరగా తయారవండి" అంటూ హెచ్చరించి వరండాలోకి దారి తీశాడు.

సన్నాయి హుషారుగా పాడుకెళ్ళి పోతోంది తన ధోరణిలో. మద్దెల వాడికి చేతులో కొట్టటం కంటే తల వూపటం జాస్తీ అయింది. నళినిలో పెళ్ళికూతురు కళ ఉట్టిపడుతూ, అందానికి నిర్వచన అందిస్తోంది. నవ వధూవరులైన నళిని, మూర్తి అర్థంకాని పురోహితుని ఆర్డినెన్సును తూ. చ తప్పకుండా అమలు పర్చసాగారు.

అప్పుడే స్నానం చేసి గబగబా డ్రెస్ వేసుకుని కొంచెం దూరంలోనున్న గడపమీద నిలబడి, పెళ్ళి జరుగుతున్న వేదిక వైపు తదేకంగా చూస్తోంది రజని. తెల్లని వాయిలు చీర, దానిపై, లేత గులాబీ రంగు జాకెట్టు వేసుకుంది. నల్లనైన ఆమె నయనాలు, నీలి శరీరచ్ఛాయతో కలసి పోయాయి. ముఖం మీద అక్కడక్కడ వున్న స్ఫోటకం మచ్చలు ఆమెను అందవిహీనురాలిని చేయటానికి ప్రయత్నిస్తున్నాయి. కనుకొలుకుల్లో చక్రాల్లా తిరిగే కన్నీరు ఆమె హృదయంలో పెల్లుబికే దుఃఖానికి చిహ్నంలా గున్నాయి.

ఏదో తీరని లోటు, తెలియరాని, తెలుపలేని ఆవేదన ఆమెను క్రుంగ దీస్తున్నాయి. తడబడుతున్న పెగాల్ని తన స్వాధీనంలోకి తెచ్చుకోవాలని ఎంతో ప్రయత్నిస్తోంది. ఫలితం మాత్రం శూన్యం.

ఎవరి అదుర్దాలో వాళ్ళున్నారు. మూర్తి స్నేహితుడైన శరత్‌దృష్టి ఆమెపై పడింది. ఆమెలోని దీనంతో కూడిన అమాయకత్వం అతణ్ని ఆకర్షించి ఆలోచింప చేయసాగింది.

భజంత్రీలు వేగంగా సవ్వడి చేయటం మొదలు పెట్టాయి. మూర్తి నిలబడి నళిని మెళ్లో మూడుముళ్లూ గట్టిగా వేశాడు. తథాస్తంటూ అక్షింతలవర్షం కురిపించారు చూడవచ్చిన వారందరూ.

రజని అక్కడ నిలువలేకపోయింది. ఎలాగో నాలుగక్షింతలు వేసి యింటికి ఆనుకునే వున్న దేవాలయ ప్రాంగణంలోకి దారి తీసింది, తడబడుతున్న అడుగుల్తో. మూసివున్న గుడితలుపుల వంక చూస్తూ వెర్రి తలపులతో వెక్కి వెక్కి ఏడ్వ సాగింది.

శరత్ మెల్లగా ఆమెననుసరించి గుళ్లోకి ప్రవేశించాడు. శరత్‌ను చూచిన రజని తలవంచుకొని వెళ్ళిపో సాగింది.

"క్షమించండి" అన్నాడు శరత్ ఏమిమాట్లాడాలో తెలియక, రజని ఆగి వెనక్కితిరిగిచూసింది ఎందుకా అన్నట్లు.

"నా పేరు శరత్, ఏమీ అనుకోనంటే మీతో కొంచెం మాట్లాడాలి." అని అంగీకారం తెలుపవలసిందన్నట్లుగా చూశాడు శరత్.

"అపరిచితవ్యక్తిని నాతోమాట్లాడే దేముంటుంది? పోనీ.... కాదంటే.... ఛ.... ఏమనుకుంటాడో...." అని తర్కించుకొని, మారుమాట్లాడకుండా అలా మండపం మెట్లమీద కూర్చుంది. లోపలి ఆవేదనాగ్నిని చల్లార్చుకుంటూ.

శరత్ ఏదో ఆవేశంతో ఉపన్యాసంలాగా మొదలు పెట్టాడు. "కాలమైతే మారిందేమోగాని, ఈ మనుష్యుల్లో విశాల భావాలు, ఉన్నత దృక్పథాలు తగినంతగా పెరిగినట్లు మాత్రం కనబడదు. వీరేశలింగం మొదలైన వారెందరో చేసిన సేవలవల్లనే మన

దేశం ఈ విధంగానైనా మారిందేమో!....

"ఎందుకండీ! అంతఆవేశంగా మాట్లాడేస్తున్నారు?" అంది రజని అతని ప్రవృత్తి అర్థం గాక.

"అన్నట్లు.... పెళ్ళికూతురు మీకేమవుతుందో"....

"స్వయానా చెల్లెలు...."

"హు.... ఇప్పుడైనా, మీ తల్లిదండ్రులకు కనువిప్పుగలిగినట్లుంది. బాల్యవివాహం చేసి మీ కన్యాయం చేశారనుకుంటాను. మీ చెల్లెలికి వచ్చేటప్పటికైనా తెలుసుకున్నారట్లుంది" అన్నాడు శరత్ తన ధోరణిలో.

రజనికి కొంచెం కోపం వచ్చింది. ఇదేంటి .... ముక్కు మొహం తెలియనివాడు తమ స్వవిషయాల్లో యింతగా జోక్యం చేసుకుంటాడు. పైగా లేనిపోని బాల్య వివాహం.... అవీ. అంటూ మొదలు పెట్టాడు అసలితని ఉద్దేశ్యం ఏమిటో, అనుకొని "మీరు పొరబడుతున్నారు!" అంది ముక్తసరిగా.

"తప్పించుకోవడంలోనైనా నేర్పు కావాలన్నారు. నాదగ్గరెందుకు దాస్తారు? ఒకర్ని కించపరచి వారు బాధ పడుతుంటే చూచి ఆనందిద్దామన్న మనస్తత్వం కాదు నాది. మీరిందాక గడపమీద నిలబడి అనుభవించిన మూగబాధ, మీనుదుటన కుంకుమరేఖ లేకపోవటం దానికితోడు యీ తెల్లచీర .... ఈ మూడూ నన్నా విధంగా ఊహింప చేశాయి. క్షమించండి."

"అరే....బొట్టు పెట్టుకోలేదా! ఏదో తొందరలో మర్చిపోయినట్లున్నాను. దీనికి మీరింతగా బాధపడటం దేనికి?" అంది రజని నుదుటిన చేత్తో తడుముకుంటూ.

"అట్లయితే .... మీరిందాక అంతబాధ పట్టానికి కారణం....అది కాదన్నమాట మీ భర్తగారెక్కడున్నారు?" అన్నాడు ప్రశ్నార్థకంగా. కొంచెం వెనక్కు జరిగి.

"ఇక్కడ లేరండీ..." అని వ్యంగ్యంగా తప్పుకుంది. తన స్వవిషయాలు బయట పెట్టడం యిష్టం లేక.

"అందుకన్నమాట మీరు దిగులు పడ్తోంది. బాగానేవుంది నేనింకా ఏదో సంఘోద్ధరణ చేద్దామనుకున్నాను. అందుకే మిమ్మల్ని పిలిచాను. మీ బాధ లేమన్నావుంటే పంచుకొని చేతనైన సాయంవుంటే చేద్దామనుకున్నాను. ఫర్వాలేదులెండి. కొంచెం త్వరగానైనా చెప్పారు. అదేచాలు. లేకపోతే నేనింకా తొందరపడివుండే వాణ్ణేమో. ఒక్కమాట. మిమ్మల్నావిధంగా భావించటానికి బలమైన కారణం వుంది. నాకు తోడంటూ వున్నది ఒక్కగానొక్క అక్కయ్య. అమెకు బాల్యంలోనే పెళ్ళయిపోయింది. కాపురానికెళ్ళిన మరుసటి సంవత్సరంలోనే ఆమెనన్యాయంచేసీ యీ లోకం దాటాడు "కాటికి కాళ్ళుచాచి కూర్చున్న మా బావ." అయినా అవన్నీ మీకెందుకులెండి," అని మెల్లగా లేవబోయాడు శరత్.

రజని తన దుఃఖ తరంగాలను అవతలకు నెట్టి "కొందరి జీవితాలు కష్టాలకే అంకితమైపోతాయి కాబోలు. అదేంటో నాకు పూర్తిగా వినాలని వుంది. మీ కభ్యంతరంలేకపోతే చెప్పండి," అంది.

శరత్ చెప్పసాగాడు, "కాలం ఎంత చిత్రమైందో చెప్పలేం కదా! ఒకప్పుడు రెండుజడలు వేసుకుని, పరికిణీ జాకెట్టులతో గంతులువేసే నా బంగారు అక్కయ్యని శోకమూర్తియైన విధవగా చూడలేకపోయాను. ఏమైనాసరే ఆమెకు, పునర్వివాహం చేయాలన్న పట్టుదల రేకెత్తింది. అక్కయ్య ఒప్పుకుంది. కాని యిది నిదానంగా జరగవలసినపని. అందాక అక్కయ్య పొలంపన్లలో ప్రవేశించింది. అతికష్టమీద, స్కాలర్ షిప్‌లతో పైచదువులకు వెళ్ళాను. శలవుల్లో వస్తానన్న అక్కయ్య రాలేదు రాదు కూడ. అంతా జరిగిపోయింతర్వాత తెల్సింది. మానవత్వంలేని ఎవరో మూర్ఖుని తీయని మాటల వలలో చిక్కుకొని అక్కయ్య మోసపోయిందని. నలుగురిలో నవ్వుల పాలైన ఆ కన్నె బ్రతుకును గోదావరి తన వడిలో చేర్చుకొని ఆదరించింది ఇక నాకు ఎవ్వరూ లేరు. తర్వాత కొన్ని విచిత్ర పరిస్థితుల్లో ఈ మూర్తితో పరిచయం ఏర్పడింది. చివరికతడే నా ప్రాణస్నేహితుడుగా మారాడు. వాళ్ళ కుటుంబం చేసిన సహాయంతోనే ఎమ్. ఎ. వరకు చదివాను. ప్రతిరోజు అక్కయ్య ఏదోఒక రూపంలో జ్ఞాపకం వస్తుండేది. అప్పటినుండి, బాధల్లో వున్న వారిని గ్రహించి అర్థం చేసుకునే శక్తి అలవడింది. బాల్య వివాహాలపై అసహ్యభావాన్ని వ్యక్తి పరచేవాడ్ని. వితంతు పునర్వివాహాల్ని ప్రోత్సహించేవాడ్ని. కట్నపు పిశాచాన్ని రూపుమాపాలని బల్లగుద్ది వాదించేవాడ్ని. "అందరూ చెప్పేవారేగాని చేసేవారు మాత్రం కన్పించరు" అనే నా ఫ్రెండ్స్ మాటలు నాకు

మరింత పట్టుదలను రేకెత్తించాయి. అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను....సరేలెండి....ఏదోచెప్పేసుకు పోతున్నాను....ఇంతకీ మీవారిపేరు చెప్పారు కాదు." అన్నాడు శరత్.

"తెలీదండీ...."

'పోనీ....ఎక్కడున్నారో....'

"అదీ తెలీదండీ"

"బాగానే వుంది. కొంతమంది భర్తపేరు చెప్ప టానికే అంత సిగ్గుపడి పోతారు. మీ కభ్యంతరమైతే చెప్పొద్దు లెండి"

రజని ఆలోచనలో పడింది. తన పరిస్థితులు ఆత నికి చెప్తామా ? వద్దా ? అని.

"పాపం ! తన విషయాలన్నీ అంతగా మనసు విప్పి తనతో చెప్పినప్పుడు తను చెప్పటానికేం ? పైగా దానివల్ల తనకు మేలే జరగ వచ్చు నేమో ? అనుకొని, "క్షమించండి నేనంతటిఅదృష్టానికి నోచు కోలేదు" అంది ప్రకాశంగా.

"అంటే....మీకు పెళ్ళవలేదా ?"

"లేదండీ...." రజని ముఖమంతా వాడిపోయిన పూవుగా మారిపోయింది.

"మీరే పెద్దమ్మాయి నన్నారు. మీకు పెళ్ళి చేయ కుండానే మీ చెల్లెలికి వివాహం చేయటంలో మీ వాళ్ళ ఉద్దేశ్యం ఏమిటో !"

"నా దురదృష్టానికి ఒకరినని ప్రయోజనమేముంది" అంది వేదార్థపరంగా.

"దాన్ని కొంచెం వివరంగా చెప్పగలరా ?" అత నిలో వినాలనే ఆత్రుత పెరిగింది.

రజని చెప్పసాగింది.

"మాది మధ్య తరగతి కుటుంబం. ఐదుగురమూ ఆడవాళ్ళమే. ఇప్పటికి నా జీవితంలో యిరవై మూడు మండు వేసవి కాలాలు తొంగి చూచాయి. మెట్రిక్ ప్యాసై, అంతటితో చదువు మానేశాను. ప్రస్తుతం నర్సు ట్రైనింగులో ప్రవేశించాను. రూపం, ధనం కోసం ప్రాణాలర్పించే యీ లోకానికి నా అవసరం లేక పోయింది. ఒక్కొక్కర్ని చూస్తే ఆప్యాయంగా ఆదరించ బుద్ధవుతుంది. ఒక్కొక్కరి ముఖం చూస్తే మొట్టబుద్ధవు తుందన్నట్లు, నా రూపం చూస్తే చాలా మంది అసహ్యపడేవారు. నా బోటి అభాగ్యుల్ని దేవుడెందుకు పుట్టిస్తాడో అతనికే తెలియాలి. ఇంట్లో వాళ్లే నన్నసహ్యించు కొన్నట్లు మాట్లాడేవారు. నేనూ సాధ్యమైనంత వరకు అందరికీ దూరంగా వుండేందుకే ప్రయత్నించేదాన్ని. ఏదిఏమైనా వయస్సు మాత్రం ఆగదుగా. నా పెళ్లిసమస్య తలి తండ్రులకు "ఎదమీద కుంపటి" లా తయారైంది. రూపమా ? అంతంత మాత్రం. దానికి తోడు కట్నాల సమస్య కొరకరాని కొయ్యగా తయారైంది. ఈ "వరకట్నపు పిశాచాల దురంతాల కోరలలో అన్నెం పున్నెం ఎరుగని ఆడబ్రతుకు" లెన్ని బలి అయ్యాయో ? అవుతున్నాయో ? అవుతాయో ? ఆ దేవునికే ఎరుక; ఏవో కొన్ని సంబంధాలు వచ్చాయి, పోయాయి. కొందరికి పిల్ల నచ్చలేదు. మరి కొందరికి డబ్బు నచ్చలేదు. చివరకు ఒక వయసుడిగిన పెద్దమనిషి ముందుకు వచ్చాడు. వేళకు నాలుగు మెతుకులు వండి పెడ్తే చాలనన్నట్లు.

చూసూచూసూ నా గొంతు కోయటం మా యింట్లో వాళ్ల కిష్టం లేకపోయింది. అటు....పెద్దపెద్దకట్నాలు యివ్వలేరు. ఈ పెళ్ళి చూపుల్లో నా ప్రాణం విసిగి వేసారి పోయింది రోజులు గడిచేకొద్ది యిక ఈ జన్మకు వెలుగు లేదన్న భావం ఏర్పడింది.

చెల్లెలు నళిని పెళ్ళీడు కొచ్చింది. దానికి నాదో పెద్ద సమస్య అయింది. నేనే పెద్దదాన్నవటం చేత నా వల్ల మిగిలిన వాళ్ళు బాధపడటం భావ్యం కాదని గ్రహించాను. ఈ పెళ్ళి చూపులకు కూర్చొని అందరి చేత అన్ని మాటలనిపించుకొని ఆత్మాభిమానాన్ని చంపుకోదల్చలేదు. ఏదైనా నర్సుట్రైనింగులో చేర్పించమని మొండిపట్టు పట్టాను, సాధించాను.

రోజులు దొర్లిపోయాయి. మెల్లగా అందరూ నా సంగతే మర్చిపోయారు. ఇప్పుడే నాకు కొంత మన శ్శాంతి లభించింది. చెల్లికాలేజీలో చేరింది. ప్రేమించి చివరకు పెళ్ళి చేసుకుంది. ఏదైనా పూర్వజన్మలో పెట్టిపుట్టాలండి :" అంటూ చెప్పుకెళ్ళి పోతోంది.

మూర్తి రాకను గమనించిన వారిద్దరి సంభాషణ ఆగి పోయింది. శరత్, రజనితో ఏదో మెల్లగా చెప్పాడు. రజని సంతోషాతిశయంతో మరేమీ మాట్లాడలేక సిగ్గుతో తలదించుకొని అంజలిఘటించి వెనక్కి తప్పుకొని వెళ్ళిపోయింది.

"భోజనాని కెన్నిసార్లు పిలవాలిరా....పద....పద" అంటూ శరత్ భుజంతట్టి తీసుకెళ్ళాడు మూర్తి.



4

మిణుకుమిణుకు మంటూ వెలగలేక వెలుగుతున్న ఒక జీవనజ్యోతికి, హృదయం నుంచి స్రవించిన ప్రేమాదరణలతో దేదీప్యమానంగా చేయబోతున్నాడు తను. తన సంకల్ప సిద్ధికి యిదే తొలి మెట్టు. పాపం.... ఈ విషయం మూర్తికి యింత వరకు తెలీకుండా దాచాడు. ఇవ్వాళ ఏమైనా సరే తెలియ చేయాలి. ఇదంతా అతని చలువే అంటే సందేహంలేదు. నిజానికి మూర్తి వాళ్ళ సహాయం ఈ జన్మకు తీర్చుకోలేడు తను. అనుకుంటూ టేబిల్ మీదకు దృష్టి మరల్చాడు శరత్.

"అరే... మూర్తినుండి కవరు వచ్చిందే.... విశేషాలేమిటో" అని కవరు తీసుకొని చదవ సాగాడు. నాలుగు లైన్లు చదివేసరికి కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రబడి పోయాయి.

హృదయంలో ఆవేదన ! ముఖంలో ఏదో చెప్ప రాని అసహ్యం ! ! తీక్షణంగా మళ్ళీ చదవసాగాడు. ఒకసారి పూర్తిగా చదివేశాడు—వింతవింత ఆలోచనలతో తల తిరిగి పోయింది.

మళ్ళీ రెండోసారి చదివాడు—పట్టరాని క్రోధావేశాలతో పళ్ళు పటపట మన్నాయి. ముఖమంతా స్వేద బిందువులు అలముకొన్నాయి. ఆవేశంతో వూగిపోయాడు.

తను ఊహించిన తనమూర్తేనా యిట్లా వ్రాసింది? సందేహంలేదు. మూర్తే. ఎంత ద్రోహం చేశాడు. ఎంతో మంచివాడని మోసపోయాను. కేవలం ధన ముండగానే సరా? మనిషన్న తర్వాత మనసుండక్కర్లా? తనూహించింది నిజం. అనుమానం లేదు. అదేవూరు అదేపేరు. ఆనాడే తనకీ విషయం తెలిస్తే ఎంత బాగుండేది భగవాన్!

ఇంతకీ తన్నవమానించటానికిలా రాశాడా? లేక అతనీవిధంగా ఊహించలేదా? తనకు ప్రాణప్రదమైన వార్ని తనకక్కుండా చేసిన ఆ కిరాతకుడు.... ఈ మూర్తా!

ఒక పని చేసేముందు ఆ పని మంచా? చెడా? అని కొంచెం ఆలోచిస్తే యింత పని జరిగివుండేదికాదు. కదా! ఈ భయంకర నిజం తనకు తెలియకపోయినా బాగుండేది.

కానీ తనిప్పుడు చెయ్యగల్గేదేమిటి? జరగాల్సిందంతా ఏనాడో జరిగిపోయింది. ఇప్పుడతనిపై కక్ష పెంచుకుంటే వచ్చే ప్రయోజనం ఏముంది? అతనీ విధంగా చేశాడే అనుకో.... తనూ ప్రతీకారంకోసం ఉవ్విళ్ళూరితే,తను వాళ్ళందరి దృష్టిలో విశ్వాసఘాతకుడవ్వడా? ఏదిఏమైనాసరే మూర్తికి తగిన విధంగా బుద్ధిచెప్పాలి. "అనుకుంటూ వెంటనే డ్రెస్ వేసుకొని" గబగబ బయలుదేరాడు శరత్.

"చార్మినార్" ముందు రద్దీ ఎక్కువై పోసాగింది. రోడ్డుమీద కార్లు రిక్షాలు అటూ, ఇటూ పిచ్చిగా తిరుగుతున్నాయి. ఎంత అణచుకున్నా అణగని ఆలోచన దొంతరలు అతడ్ని ఉక్కిరిబిక్కిరి చేయసాగాయి. సాయంత్రం నాలుగో అయిదో అవుతోంది.

ఫుట్‌పాథ్‌మీద పిచ్చిగ నడువసాగాడు శరత్. ఆవేశాగ్నికి రక్తాశ్రువులు ఆవిరై స్వేదబిందువులుగా నుదుటన జిగిబిగిగా అల్లుకున్నాయి.

రోడ్డు కవతలిప్రక్కగ కొంచెం దూరంలో ఓ సుపరిచితవ్యక్తి ఆకారం లీలగా కన్పడసాగింది. శరత్ కళ్లల్లో నీళ్ళు సుడులు దిరుగసాగాయి. సందేహం లేదు. మూర్తే అరే.... ఆ ప్రక్కనున్న సుందరాంగి ఎవరో.... నళినా?.... ప్చ్!.... కాదు. మరెవరో....

వీల్లేదు. ఇంకా ఎందరో జీవితాలకు అన్యాయం జరగటాన్ని సహించలేను. అనుకుంటూ మహోగ్రుడై అపరనారసింహునిలా తయారయ్యాడు. వెర్రి ఆవేశంలో తన్ను తాను మర్చిపోయి మూర్తీ... మూర్తీ.... అని పిలుస్తూ రోడ్డుకడ్డంగా పరుగెత్త సాగటం, శరవేగంగా వస్తున్న టాక్సీ అతడ్ని ఢీకొనటం రెప్పపాటు కాలంలో జరిగిపోయాయి. శరత్ పది గజాలదూరంలో పడ్డాడు. తలకు, కాళ్ళకు బలమైన గాయాలు తగిలాయి, గుడ్డలన్నీ నెత్తుటిమయం. స్పృహ శూన్యం.

దీన్ని గమనించి మూర్తి వెన్వెంటనే శరత్‌ను హాస్పిటల్‌కు చేర్పించాడు. ఖంగారుపడ్డూ.

* * *

"నర్స్! స్పృహవచ్చిందా? డాక్టరు గారేమంటున్నారు? జీవించటానికేమన్నా అవకాశాలున్నాయంటారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు మూర్తి.

"చాల కష్టం" అంది ముభావంగా నర్సు.

"అతను నా కాప్తమిత్రుడు. ఎంత డబ్బయినా సరే వెనకాడవద్దు. అతడ్ని మాత్రం మామూలు

మనిషిని చేయండి." అంటూ బావురుమన్నాడు మూర్తి.

"ఆతడు మీ కాప్తమిత్రుడు మాత్రమే. నాకు దైవ సమానుడు. నాలో ప్రతిరక్తపుబిందువు ఆయన్ని దక్కించుకొనటానికి తహతహలాడిపోతోంది." అని ఏదో చెప్పబోయింది. కాని డాక్టరు పిలవటంతో వెళ్ళిపోయింది.

మూర్తి వరండాలో పచార్లు చేస్తున్నాడు. ఏం చేయాలో తోచక. తలకు కుట్లువేసి బ్యాండేజి కట్టారు. ఫ్రాక్చర్ అయిన కాళ్ళకు బ్యాండేజి వేశారు. మధ్యలో ఫిట్స్ వస్తున్నాయి. పరిస్థితి ప్రమాదంగానే వుంది. నర్సుద్వారా అతని విషయాన్ని గ్రహించిన డాక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోసాగాడు.

ఒక గంట నిశ్శబ్దంగా గడచిపోయింది. శరత్ కొంచెం కళ్ళువిప్పాడు. ఎదురుగావున్న నర్సు మందు తీసుకొని అతి కష్టంమీద నోట్లోపోసింది. శరత్ ఏదో అస్పష్టంగా మాట్లాడ ప్రయత్నించాడు, "నర్స్! నే నింకా బ్రతుకుతానంటారా? ఎందుకీ వృధా ప్రయాస?" అని కళ్ళు మరింత విశాలం చేసి చూడ సాగాడు.

ఎక్కడో చూసినట్టు.... బాగా పరిచయమైనవ్యక్తిగ ........గుర్తు.........."మీ పేరు .... రజని యేనా?" అని అడిగి ఔనని నిర్ధారణ చేసుకుని...."నీ కన్యాయం చేయలేను రజనీ....నన్ను క్షమించు...." అని బాధతో ఏవో నాల్గుముక్కలు మాట్లాడి మళ్ళా స్పృహ కోల్పోయాడు శరత్.

రజని రాత్రింబవళ్ళు కంటిపై కునుకు లేకుండా సేవ చేయసాగింది. ఆనకట్ట తెగితే ప్రవహించే నీళ్ళ లాగ కన్నీటి ధారలు జలజల రాలి చారలు గట్టాయి. మనసులో ఏదో వెలిబుచ్చ లేని ఆవేదన తను ఏవిధంగానైనా శరత్‌ను బ్రతికించు కోవాలి—ఇదే తన కోరిక.

అటువంటి కరుణామయుడు బ్రతికి తీరాలి—ఇదే దేవునికి తన విన్నపం. తనో లత లాటిది. పైకి పెరిగి అన్నిటి లాగానే తనూ చిగిర్చి నాలుగు పువ్వులతో పచ్చగ కళకళ లాడాలని కోరుకుంటుంది, కాని స్వతంత్రంగా జీవింప లేనిది లత.

ఏదో ఒకవృక్షం ఆధారం దొరకాలి. అప్పుడే ఆ లత జన్మ సార్థకమవుతుందేమో! చివరికా చల్లని నీడ నిచ్చిన వృక్షమే నేల కొరిగి పోతే లత కూడా క్రింద పడటం లోక సహజం. తన పరిస్థితి అంతే అవుతుందా? వద్దు! భగవాన్! వద్దు!

నా మార్గ జ్యోతిని పెనుతుఫానుకు బలిచేయ వద్దు? నాదీ ఒక జీవితమే! అని గుర్తించి ఆదరించిన అతనితో ఎడబాటు నే భరింపలేను. భగవాన్! భరింపలేను.

అతణ్ణి చూస్తే గుండె తరుక్కు పోతోంది.

మళ్ళీ కొంచెం స్పృహలోకి వచ్చాడు. అతికష్టం మీద పెదవులను కదుపుతూ, ఏదో చెప్పసాగాడు.

"రజనీ....నిదురించిననీహృదయాన్ని మేల్కొల్పి దానిలో అణిగి పోయిన కోరికలకు ప్రాణంపోసి యిలా నిరాధారంగా వదిలేస్తున్నందుకు నన్ను క్షమించవూ!" అంటూ కంటతడి పెట్టుకున్నాడు శరత్.

"ఇందులో మీరు బాధపడాల్సిన దేముందని? మీ అమూల్యమైన కరుణామయహృదయం నా వైపు మొగ్గు చూపటం నిజంగా నా అదృష్టం. నేను మీ అర్ధాంగినని నోరారా ఒక్కసారి అనండి. మనసులు అర్థం చేసుకున్నపుడు మంగళసూత్రాలతో పనేముంది? నేను మీ శ్రీమతిగా నిలవటం కన్న కోరుకునే దేమీ లేదు. నా జీవితానికి అంతకంటే పరమార్థం మరొకటి లేదు" అంటూ కట్లు సరిచేయ సాగింది రజని.

"నేనేమో.... అటో.... ఇటో.... అన్నట్టున్నాను. హు....పిచ్చిదానా....తెలిసితెలిసి ఎవరైనా గోతిలో పడతారా? అది నీకు భావ్యంగాదు రజని...."

"ఏదిఏమైనా సరే మీరే నా దైవం, నిప్పులు చెరిగే నా హృదయాన్ని ఎవరైతే అమృతవర్షాన్ని కురిపించి చల్లార్చారో, వారికే నా హృదయం అంకితమై పోయింది. నా మాట కాదనకండి!" అని వెక్కివెక్కి ఏడ్చేసింది.

"రజని....నీకంటే నా కారులెవరున్నారు గనుక ముమ్మాటికీ నీవే నా శ్రీమతివి" అంటూ కట్లుకట్టిన చేతులతోనే దగ్గరకు పిలిచాడు. "నేటినుండి నీవు శ్రీమతి రజనీ శరత్‌వి" అన్నాడు.

ఇదరిలో ఏవో ఆనందపు టురకలు. అంతలోనే ఏవో విషాదపు దొంతరలు. ఇరువురి నేత్రాల నుండి కవోష్ణపు ఆనందాశ్రువులు రాలి కలిశాయి.

అప్పుడే వచ్చిన మూర్తికి వీరిద్దరి సంబంధం

ఏమిటో అర్థం గాలేదు. ఎవరా ఈమె అన్నట్లు ప్రశ్నార్థకంగా శరత్ వైపు చూశాడు మూర్తి.

శరత్‌లో ఉద్రేకం పాలపొంగులా పైకి లేచింది. ఆవేశంతో "ఈమె దేవతరా. ఈమె నర్థం చేసుకోవాలంటే నీలాంటి వాళ్ళకి చాలా కష్టం. మూర్తి! నీ వింత ద్రోహివని నేనెన్నడూ వూహించలేదు." అన్నాడు.

"ఏదో ఆవేశంలో వున్నావు కొంచెం శాంతించు. అసలు నీకీ యాక్సిడెంట్ ఎట్లా జరిగింది? నేనారోజు ఎంత ఖంగారుపడ్డానో తెలుసా? పోనీలే.... దేవుడు మనందున్నాడు అదే చాలు. ఇవిగో యాపిల్స్" అంటూ తెచ్చిన పండ్లను అక్కడుంచబోయాడు మూర్తి.

"దయచేసి అవన్నీ తీసుకెళ్ళిపో .... నిన్ను చూస్తుంటే నా నరనరాల్లో రక్తం ఉడికిపోతోంది." అంటూ ఉన్నమాట అనేశాడు శరత్.

"శరత్.... నీవేదో మనసులో ఉంచుకొని బాధపడుతున్నావు ఏదైనా నావల్ల తప్పుంటే నన్ను క్షమించు."

"హు.... క్షమించు.... ఎంత తేలిగ్గా అనేశావ్ మూర్తీ.... మీకు ధనం విలువ తెలిసినంతగ జీవితం విలువ తెలియదు. ఈ యాక్సిడెంట్‌కు మూలకారణం నీవు రాసిన లెటరేనేమో. దాంట్లో రాసిన రాధ.... నీ వాడిన ఆటకు బలైన ఆ రాధ....ఎవరనుకున్నావురా?....నా రాధక్కయ్య....ఇప్పుడర్థమైందా! నీవు నాకెంత ఉపకారం చేశావో.. నన్ను.. మా అక్క దగ్గరకు పంపిస్తున్నావ్," అని బాగా అలిసిపోయి రొప్పసాగాడు.

మూర్తి ముఖం వివర్ణమైపోయింది. గాటు పెట్టినా నెత్తుటిచుక్క కన్పడేటట్లు లేదు. అపరాధాన్ని ఒప్పుకున్నట్లు తల వంచుకున్నాడు.

రజని కలుగచేసుకుని, "ప్లీజ్...మీరు ఆవేశపడకండి, అసలే అలసిపోయారు, కాసేపు రెస్టు తీసుకోండి. లేకపోతే చాలా ప్రమాదం," అంది.

"ఈ రెండు మాటలూ చెప్పి శాశ్వతంగా రెస్ట్ తీసుకుంటాను," అన్నాడు. శరత్. ఎంత ఆపుకుందామని ప్రయత్నించినా ఆగని ఉద్రేకం అతన్లో పెల్లితలలేస్తోంది. "మూర్తీ నిజంచెప్పు, ఇంకా యిలా ఎంతమంది ప్రాణాల్ని తీశావ్. హు... నాకు తెలుసు నీవు చెప్పలేవు. వెళ్ళు మూర్తీ .... వెళ్ళు .... నాకు దూరంగా వెళ్ళిపో....నిన్ను చూస్తుంటేనే అసహ్యం వేస్తోంది. ఇక ఏమంటానో....ఏమి చేస్తానో నాకే తెలీదు....పో...." అని పెద్దగా అరిచాడు.

శరత్ పరిస్థితినంతా అర్థంచేసుకున్న మూర్తి యిక అక్కడ వుండటం మంచిది కాదనుకొని వెనక్కి తిరిగి వచ్చిన దారినే భారంగా వెళ్ళిపోయాడు దించిన తల ఎత్తకుండా.

రజనికంతా అయోమయంగా వుంది. ఏ నిమిషానికి ఏమి జరుగుతుందోనని భయపడింది.

శరత్ చల్లపడ్డాడు. కోపమంతా మాయమైపోయింది. తనన్న మాటలకి తన్ను తానే నిందించుకున్నాడు. "అయ్యో....ఎంత తొందరపడ్డాను. నన్ను చూట్టానికి వచ్చిన స్నేహితుణ్ణే వెళ్ళగొట్టానా! పాపం ఎంత బాధపడ్డాడో .... మూర్తీ .... నన్ను క్షమించు....," అంటూ తలుపు వంకే చూస్తుండిపోయాడు.

ఇంకెక్కడి మూర్తి....ఎప్పుడో వెళ్ళిపోయాడు.

"మూర్తీ! వెళ్ళిపోయావా....నేనూ వస్తాను ఆగు.. అక్కడే ఆగు...." అంటూ లేవటానికి ప్రయత్నించి బెడ్ మీదనుంచి క్రిందకు దొర్లిపోయాడు. దొర్లిపోతూనే చివరి శ్వాసనందుకున్నాడు అతి కష్టంమీద. నిశ్చేష్టురాలైన రజని హృదయం కళుక్కుమని పగిలిపోయింది. ఇక వాళ్ళ బ్రతుకుల్లో బరువులు, బాధలు లేవు. అసలు బ్రతుకులే లేనప్పుడు ఎన్ని బరువులుంటేనేం! ఎన్ని బాధలుంటేనేం!!

పరాశర శేషశాయి,

బి. యస్సి. (ఫైనల్)

మనమున గొన్న నెవ్వగలు మాన్పి ఘటింతురు కావ్యసమ్మదం
బనఘకథాముఖంబున హితాహితబోధ మొనర్తు రింపుగాఁ
గనుగొనుకంటె నద్భుతముగా నెఱిగింతు రతీంద్రియార్థముల్
ఘనమతు లెల్లవారికి నకారణబంధులుగారె సత్కవుల్?

—సంకుసాల నృసింహకవి

కథానిక:

# వీడిన పాయ

కౌసల్యాసుప్రజా। రామ।

పూర్వా సంధ్యా ప్రవర్తతే।
ఉత్తిష్ఠ నరశార్దూల।
కర్తవ్యం దైవమాహ్నికమ్॥

సుప్రభాతం చదువుతున్నారు పరంధామయ్య గారు తన ధారాళమైన కంఠంతో.

"నాన్నా....నాన్నా" అంటూ వచ్చింది రాధ.

"ఏమ్మా ?"

"నాన్నా నేను ఫస్ట్‌క్లాస్‌లో ప్యాసయ్యాను...ఇదుగో" అంటూ పేపరు పరంధామయ్యగారి చేతి కిచ్చింది.

ఆయన కూడా చూసి "అంతా ఆ వేంకటేశ్వరుడి కృప !" అన్నారు.

పరంధామయ్య గారొక ఉపాధ్యాయుడు. ఇద్దరే సంతానం. కొడుకు రాజశేఖరం స్కాలర్ షిప్‌లతో చదువుకుంటూ ఎం. బి. బి. యస్. ఫైనల్‌కొచ్చాడు, అభ్యుదయభావాలు కల యువకుడు. అమ్మాయి రాధ పి. యు. సి. ప్యాసయింది. సుగుణసుందరి. ఇక సహధర్మచారిణి పార్వతమ్మ తెల్లనివన్నీ పాలని నమ్మే అమాయకురాలు.

వచ్చిన సంబంధాలన్నీ తప్పిపోయినయ్ రాధకు. చదువుంది ! సంస్కారముంది ! ఏం కొదువ ? కట్నం ! కట్నం !

అదే సమాజాన్ని పీక్కు తింటున్న పిశాచం ! దీనికి అంతులేదు. మధ్య తరగతి కుటుంబాల పాలిటి పెను భూతం !

"ఏమండీ ! అమ్మాయికి పెళ్ళెప్పుడు చేస్తారు ? దానికేమో ఏళ్ళొచ్చె. ఇంట్లో ఉంచటం.........."

పార్వతమ్మగారి ఆవేదన అప్పుడప్పుడు పరంధామయ్య గారికి వినకా తప్పదు.

"నాకు మాత్రం కూతురుగాదటే , దాన్నొక ఇంటిదాన్ని చేయాలనేగా నా తాపత్రయం" అని ఆవిడకు చెప్పకా తప్పదు.

* * *

ఆ రోజు సంతోషవార్తను తీసుకు వచ్చారు. పరంధామయ్యగారు. మరేదో కాదు. రాధకు సంబంధం వచ్చింది. "కట్నం అక్కర్లేదట ! పిల్ల బాగుంటే చాలట !"

పరంధామయ్య గారు పక్కింటి సుబ్బారావు దగ్గర 50 రూ॥ చేబదులు తెచ్చారు – పెళ్లివారికి మర్యాదల కోసం.

కాఫీ, ఉప్మాలు వగైరా తయారు చేయించారు.

పదయింది. వారొచ్చారు పెళ్లిచూపులకి. ముందు టిఫిన్ సుష్ఠుగా తిన్నారు. వారు కుర్చీలలో కూర్చున్నారు. పెళ్లికొడుకనే వాడొక పళ్ళకోతి. తల్లి రాంభాణమ్మ. అపరసూర్యకాంతం అనుకోవచ్చు.

రాధ సిగ్గు నభినయిస్తూ చాప దగ్గరకు వచ్చి నిల్చింది.

"కూర్చోమ్మా !" సౌమ్యతగా అంది రాంభాణమ్మ.

కూర్చుంది రాధ.

"నీ పేరేమిటి ?"

ఇప్పుడు కనిపించింది రాంభాణమ్మగారి సహజత్వం.

"రాధ" మెల్లగా అంది,

"ఏం చదువు కున్నావు ?"

"పి. యు, సి. ప్యాసయ్యాను."

"పాటలు పాడగలవా ? ఏది ఒకపాట పాడు"

తప్పదు. పాడాలి. ఏంపాట పాడాలి ? ఇదొక పెద్దగండం. పెళ్ళికద్దొస్తాయా పాటలు ? అదైన తరువాత నడక. ఇదొక తంతు.

ఒక పాట పాడింది రాధ.

"బాగుందమ్మా !" అన్నాడు పెళ్ళికొడుకు తండ్రి.

"ఫరవాలా!" ఒకమాదిరిగావుందిఆవిడ సర్టిఫికెట్.

"మరి....తాంబూలాలు పుచ్చుకుందామా అండీ" పరంధామయ్యగారు ఆతురతతో అడిగారు.

"ఏది....నడు చూద్దాం" అప్పుడేనా అన్నట్లు మొఖం పెట్టి అంది రాంభాణమ్మ.

నడిచింది రాధ.

"..... ...... ...... ...... ...... ......"

మొహం చిట్లించుకొంది రాంభాణమ్మ.

వెళ్ళి ఉత్తరం రాసామంటూ బయలు దేరింది. అందరూ ఆమెను అనుసరించారు.

వెళ్ళి ఎంతకాలం అయినా ఉత్తరం లేదు, పత్తరం లేదు.

ఏం లోపం కనపడలా ? మరేం చేస్తారు ?

ఇట్లాగే ఉంటయ్ కట్నం అక్కర్లేని సంబంధాలు. మొదటో ఎంత సంతోషం కలిగించిందో, అంత బాధ కలిగించింది సంఘటన పరంధామయ్యగారికి. నడక నచ్చలేదట ! నడక.........

"అమ్మా ! రాధా, నీ కన్యాయం చేస్తున్నానమ్మా ! పిల్లకు పెళ్ళిచేయలేని అసమర్థుణ్ణి...................."

"ఊరుకో నాన్నా !"

"అవునమ్మా ! నువ్వు నా కడుపున పుట్ట వలసిన దానివి కావమ్మా ! కట్నం లేకుండానే నీ పెళ్ళి కాదమ్మా !"

బాధతో కనులు చెమ్మగిల్లాయి.

మెరుపులాంటి ఆలోచనతో తెప్పరిల్లారు పరంధామయ్య గారు. అబ్బాయి రాజశేఖరంకి వచ్చే కట్నంతో రాధ పెళ్ళి చెయ్యొచ్చేమోనని.

* * *

"అమ్మా ! అన్నయ్యొచ్చాడే !" సంతోషంగా పరుగెత్తింది రాధ.

"వచ్చాడా ! రాజూ ! రా నాయనా !"

రాజశేఖరం లోపలికి వచ్చాడు.

"ఏరా ! పరీక్ష లెలారాసావ్ ?" పరంధామయ్య గారడిగారు.

"బాగానే రాశాను నాన్నా ! క్లాసు రావచ్చు !"

"అన్నిటికీ ఆ ఏడుకొండల వాడే ఉన్నాడు"

భోజనాలయ్యాక పరంధామయ్య గారు రాజు ప్రక్కన కూర్చొని "అబ్బాయి ! యీ యేడు పెళ్లి చేసుకొంటావా ?"

"ఫలితాలు రావాలి నాన్నా !"

"సరేకాని"

రాజశేఖరం ఫసుక్లాస్‌లో ప్యాసయ్యాడు.

"ఏరా ! ఏమిటి నిర్ణయం ?"

"నీ యిష్టం !"

"ఎవరైనా మనకు కట్నం ఎంతిస్తారంటావ్ ?"

చివుక్కుమన్నాడు రాజు.

"నేను కట్నం తీసుకోను నాన్నా !"

"తీసుకోవాలి. తప్పదు. నీ చెల్లెలు రాధ పెళ్లి కోసమైనా తీసుకోవాలి. లేకపోతే రాధ కన్యాయం చేసిన వాడవవుతాయి !"

ఈ మాటలతో ఇరకాటంలో పడ్డాడు రాజశేఖరం.

"నాన్నా ! నే నిప్పుడేమీ చెప్పలేను. నన్నాలోచించుకోనీ" అంటూ గదిలోకి వెళ్ళిపోయాడు.

* * *

మర్నాడుదయం పూజాపురస్కారాదులు ముగించుకొని 'శేఖరం, ఇంకా లేవలేదేరా ? తెల్లవారింది!' అంటూ రాజశేఖరం గదిలోకి ప్రవేశించారు పరంధామయ్యగారు. రాజశేఖరంలేడు. ఏదో వ్రాసియున్న కాగితాన్ని ఆత్రుతగా చదువసాగాడు. అంతా చదివి ఒక వేడినిట్టూర్పు విడిచారు.

'ఏమిటినాన్నా' అంటూ వచ్చింది రాధ గదిలోకి.

మెల్లిగా కాగితం చేతికిచ్చాడు పరంధామయ్యగారు. రాధ చదువసాగింది.

పూజ్యులైన నాన్నగార్కి,

మీరీ ఉత్తరం చదివేటప్పటికి కొన్ని వంద మైళ్ళ దూరంలో ఉంటాను. నేనీపని చేస్తున్నందుకు క్షమించండి. 'బాగా వ్రేళ్ళు పాతుకుపోయిన మహా వృక్షంలాపెరిగిపోతున్న ఈ 'వరకట్న దురాచారాన్ని' తొలగించటానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను. ఈఉద్దేశ్యంతోనే కట్నం తీసుకోగూడదనే నిర్ణయానికి వచ్చాను.

కాని ఆదిలోనే హంసపాదన్నట్లు నా వివాహ ప్రసక్తిలో నా కొచ్చే కట్నంతో మీరు రాధ పెళ్ళి చేయాలనే ఊహలో ఉన్నారని తెలియగానే నిరాశాహతుడినయ్యాను. ఒకప్రక్క కట్నం తీసుకోగూడదనే ఆశయంతో మరొకప్రక్క చెల్లెలుపెళ్ళి చేయటానికి అసమర్థుడుగా ఊహించుకొంటూ మధ్య సతమతమైపోయాను.

'ఏమైనా సరే కట్నం తీసుకోగూడదనే బలీయమైన నిర్ధారణకి వచ్చాను. అందుకే నేను ఇంట్లో ఉంటే మీ వత్తిడికి లొంగిపోక తప్పదేమోననీ, నాకు తెలియకుండా మీరు కట్నం తీసుకోవచ్చుననీ భయంతో ఇల్లు వదలి వెళ్ళుతున్నాను.

ఇంతమాత్రంచే బాధ్యతలనుండి తప్పించుకుపోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు. రాధ సుఖ,సంతోష,

సౌభాగ్యాలతో ఉండాలనీ నా కోరిక. అందుకై నేను ఈ ఆశయానికితప్ప దేనికైనా వెనుదీయను. నా శాయ శక్తులా ప్రయత్నించి రాధపెళ్ళికి సహాయం చేస్తాను మీ కుటుంబమనే 'నది'లో నేనొక 'పేడినపాయ'ను. తిరిగి కలుసుకునేఅవకాశం రాగలదని ఆశిస్తాను. ఈ లోగా నాకై వెదకకండి. వృధాశ్రమ. నన్ను క్షమిస్తారు కదూ!

శలవు,

మీ రాజశేఖరం

కోట యజ్ఞనారాయణమూర్తి,
బి. యస్సి., (ఫైనల్.)

జరయు మృతియులేని జనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్యఁ గూర్పఁ దలఁప వలయు
ధర్మమాచరింపఁదగు మృత్యుచేఁదల
వట్టి యీడ్వఁబడిన వాఁడుబోలె.

—చిన్నయసూరి

# నేడు - ఒకనాడు

ఏదీ నాగరికత ?

ఏదీ సంస్కృతి ?

పునాది రాళ్ళు కూడా మిగలకుండా నాశనమైన మన సంస్కృతిని నిలదీసి, నిర్మించి నిలుపుకొన వలసిన బాధ్యత మనకు లేదా !

పాతాళానికి త్రొక్కి వేయబడ్డ మన ఔన్నత్యాన్ని పునరుద్ధరించుకో వలసిన అవసరం మనకు లేదా !!

ఆకాశం వరకు వ్యాపించి దేశాన్నంతటినీ చీకటి మయం చేసిన అవినీతిని నిర్మూలించ వలసిన కర్తవ్యం మనది కాదా !!

మనందరి భవిష్యత్తే దేశం. "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న "గురజాడ" వారి మాటలు జ్ఞప్తికి తెచ్చుకొన్న ఏ భారతీయునిరక్తం స్పందించదు ? ఉజ్జ్వలమైన ఊహలతో ఉరకలు వేయదు ?

నేడు మనస్థితిని చూసి అలమటించని హృదయం లేదు. దాన్ని బయటపెట్ట గలిగిన ఆత్మస్థైర్యమే లోపించింది.

పొటకోసం తన్ను నమ్ముకొన్న భార్యాపుత్రుల పోషణకోసం జేబులు కత్తిరించే నిర్భాగ్యస్థితికి దిగజారిన జీవులను, దొంగలు అని కోర్టులో శిక్షిస్తున్నదీ లోకం. దొంగ వ్యాపారాలలో లక్షలార్జించి పేదల రక్తమాంసాలను పీల్చి పిప్పిచేస్తున్న యీ ధనపిశాచాలను అగ్రగణ్య వంతులు, పెట్టిపుట్టిన వారు అని పొగుడుతున్నది యీ లోకం.

ఒక్కణ్ణి చంపితే నేరమని ఉరిశిక్ష విధిస్తుంది. పదిమందిని చంపితే పరాక్రమమని స్తుతిస్తుంది యీ లోకం.

శాంతి, అహింసల అమరత్వాన్ని రుచి చూపించిన మహాపురుషులు జన్మించిన యీ భారతదేశమేనా— నేడు మత కలహాలతో, స్వార్థపరత్వంతో తలలు బ్రద్దలు కొట్టుకునే కిరాతకులకు జన్మస్థలం.

మారణాయుధాల సందడిలో నలిగిపోయే యీ ప్రపంచ గమనంలో శాంతి, అహింసలకు చోటేలేదా?

లోకానికిజ్ఞానభిక్షనిడిన వేదాలుపుట్టినభారతదేశమేనా నేడు అవినీతి, తుచ్ఛకార్యాలకు ఆలవాలము ?

ప్రజాసేవయే తమధ్యేయంగా, ప్రజల సౌఖ్యమే తమ సౌఖ్యంగా, ప్రజల ఆనందమే తమ ఆనందముగా భావించి ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహానుభావులనుకన్న యీ భారతదేశమేనా మొన్న మూడు లక్షల కాంట్రాక్టుతో కట్టిన పాఠశాల కూలి 20 మంది బాలుర మరణం, నెలక్రితం 6 కోట్ల రూపాయల బిల్లుతో కట్టడం పూర్తి అయిన ప్రాజెక్టు ప్రారంభమయిన మూడోరోజు అసలు ఆ ప్రాజెక్టు ఏ స్థలంలో కట్టారోకూడా అంతుదొరకడంలేదు అని వింటున్నాము. కళలను పోషించి, కవులకు గండ పెండేరాలుతొడిగిన కళాతపస్వులు, ధర్మ ప్రభువులు, వీరవిక్రములు, అధిష్ఠించిన యీ భారత సింహాసనాని అక్షరాస్యులు, అపరఔరంగజేబులూనా, నేడు గద్దె నెక్కి పాలన నెరపేది. ఇంతకంటే దౌర్భాగ్యస్థితి యింకేమికావాలి.

వీధులలో మణిమాణిక్యాలు, వజ్రవైడూర్యాలు రాసులుగాపోసి అమ్మేవారని చెప్పుకొనే యీ భారతదేశమేనా నేడు అన్ని దేశాలకూ ఋణగ్రస్త !

తమ నాగరికత వైశిష్ట్యంతో, తమ నిర్మాణ కౌశల్యంతో ప్రపంచపు నలుగడలకు విజ్ఞానవీచికలు వెదజల్లిన యీ భారతీయులేనా నేడు పరనాగరికతా వ్యామోహపీడితజనులు ?

అన్నపూర్ణగా పేరు గాంచిన యీ పవిత్ర భారతదేశంలో అన్నానికే కరువువచ్చింది. జానెడు గుడ్డకూడా దొరకక దిగంబరంగా అలమటిస్తున్నది నేడు భారతమాత చిత్రకారుల కుంచెల సందడిలో.

అమ్మా అని తల్లిని గాంచిన తనయునిలా స్పందించ వలసిన హృదయం ఒయ్యారిలా ఉద్రేకపరచే వేషంలోఉన్న భారతమాతను చూసి ఈమేనా భారతమాత అని ఆక్రోశిస్తుంది జనసందోహం !!

ఇంత నీచానికి దిగజారిపోయింది మనస్థితి. ఇంత పతనం జరిగినా కళ్ళుతెరచి చూడని వారినేమనాలి. తూలుతున్నాడు ఒకడు రహదారిలో – ఒకడు భర్త హత్య. భారతజాతికన్న కలలు – కల్లలుగా

నిలిచాయి.

తప్పత్రాగి వీధులలో గంతులువేసేవాడు ఆదర్శ జీవి. యీ లోకానికి నీతినియమాలకు కట్టుబడి, తను నమ్మిన సత్యంకోసం పాటుపడేవాడు అసమర్థుడు. జీవితంలో కొరకానివాడు. అయినా యీ జాతిని సంస్కరించవలసిన బాధ్యత మనది.

ఓటు పదిరూపాయలకు కొన్నవాడు గొప్ప ధర్మదాత. నీతికి, నిజాయితీకి నిలబడి ప్రజాసేవకై ముందుకు వచ్చిన వాడు సుద్ద దగుల్బాజీ. ఈ రాజ్యాంగంలో సిగ్గు, ఎగ్గు వదిలి వేసినవాడే వృద్ధిలోకి వచ్చేవాడు !

ఈ దృక్పథంతో నడిచే యీ నాగరికతా ప్రవంతికి అడ్డుకట్టలు వేయాలి. అది ఒక్కరిద్దరు పూనుకొంటే జరిగే పనికాదు. జరిగిందేదో జరిగింది. ఇప్పటి కయినా మించిపోయినది లేదు. అందరూ ఒక్క పెట్టుగా లేవండి !

న్యాయం, ధర్మం కోసం పోరాడండి ! !

ఆలంబన గట్టిగా లేనిదే ఏ కార్యం జగదురు చేసినన్నాళ్ళు అవినీతి రాజ్యం చేసింది.

ఇంకెంత కాలం యీ బానిసత్వం !

ఒక్కడికోసం అందరూ ! అందరికోసం ఒక్కడు నిలబడండి, మనిషికిమనిషి, భుజానికి భుజం, మాటకు మాటగా పురోగమించుదాం !

న్యాయం మనవైపు వుంది.

జాతిశృంఖలాలను విడగొట్టే పవిత్ర కార్యక్రమంలో పాల్గొని జీవితపుమనుగడకు సార్థక్యం కలిగించుకొందాం.

అందరిది ఒకటేమాట !

అందరిది ఒకటే ధ్యేయం ! !

మనమందరం ఒకటే !

ఆసత్యమే చాటుదాం. యువతరం బాధ్యత తీర్చుదాం.

నిరూపించుదాం యువతరపు శక్తి ! ! ! !

యెలుగుల సత్యనారాయణ,
బి. యస్సీ., (ప్రథమ)

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

ఎదిరికి హితమును బ్రియమును
మదికింపునుగాఁగఁబలుకు మాటలుపెక్కై
యొదవినను లెస్స యటుగా
కీదియది యనకూరకునికి యెంతయునొప్పున్

—తిక్కన

# హృదయరాగం

తలుపు తట్టిన శబ్దముతో ఉలిక్కిపడి లేచాడు శేఖర్. అప్పటికే ఉషాకిరణాలు గదిలోకి ప్రవేశించాయి. కళ్ళు నులుపుకుంటూ వెళ్ళి తలుపులు తెరిచాడు. ఉలికిపాటును సరుకొని "ఓ మీరా! రండి ఏమిటింత తెల్లవారే వచ్చారు"

"ఆఁ ఏమిలేదండి. రోజూ ఐదు గంటలకే లేచేవారు ఇవ్వాళ ఎనిమిదయ్యేవరకు లేవకపోతే, మీకేమయిందో చూడమని అత్తయ్య పంపించింది."

"అబ్బే ఏమిలేదండి. ఇవ్వాళ కాలేజీ శలవ్ కదాయని అలా పడుకున్నాను .... కాని ఏమీ కాలేదు."

"అంతేగదా ....?" అంటు చలాకిగా వెళ్ళిపోయింది శాంతి.

ఏదో ఆలోచనలో మునిగిన శేఖర్ ఈ లోకంలో మళ్ళీ తేలాడు. ముఖము కడుగుకొని గదిలోకి వచ్చేటప్పటికి శాంతి కాఫీకప్పుతో ప్రత్యక్షమయింది. ఏదో బెదురుతూనే కాఫీకప్పు అందుకొని త్రాగి ఖాళీకప్పు అందిస్తూ "థాంక్స్" అన్నాడు.

"అబ్బే వద్దులెండి ఇవ్వాళే థాంక్సన్నీ చెప్పితే రోజూ చెప్పడానికి ఉండవుగా?"

ఆమె ధోరణి అంతా చూస్తూంటే అతని హృదయాన్ని ఎవరో లాగేస్తున్నట్లనిపించింది. అసలు ఈ ఒక్కరోజే ఆమెను సూటిగా ధైర్యంతో చూడలేకపోతుంటే రోజూ ఆమెఎదుట ఎలా నిలబడటమాయని ఆలోచనలో పడ్డాడు. ఎంతసేపు అలా మాట్లాడకుండా కూర్చుంటాడు? ఏదో మాట్లాడాలి కనుక మెల్లగా నోరు మెదిపాడు.

"మీరెంతవరకు చదివారు?"

"ఏదోలెండి ఇంటరు పాసయ్యాను"

"ఇంకా చదవలేకపోయారా ....?"

"చదవాలనేఉంది. కాని పరిస్థితులు అడ్డం వచ్చాయి. కాలేజీలో చేరాలనుకున్నప్పుడే నాన్న పోయాడు, అత్తయ్యకుచూస్తే ఏమంత ఆస్తికూడా లేదు ...." అంది తన ముఖముపైకి వస్తున్న విషాద కిరణాలను కప్పుకుంటూ.

"ప్రైవేటుగా వెళ్లొచ్చుగా ....?"

"పరీక్షకు వెళ్ళాలనేఉంది, ఏదో, అప్పుడప్పుడు పుస్తకాలు తిరగవేస్తున్నానులెండి."

శేఖర్‌కు తన ధోరణి తనకే ఆశ్చర్యము కలిగించింది. అసలు తనకు ఒక అమ్మాయికి సలహా ఇచ్చేటంత చనువు ఎలా వచ్చింది. నిన్ననేకదా, ఏదో పొరిగింటి వాడని భోజనానికి వాళ్ళ తయ్య పిలిస్తే ఈమెతో పరిచయమయింది. అసలు తనెన్నడైనా ఒక ఆడపిల్లముందు నిలవగలిగాడా? ఎలాగైతేనేమి వారి మధ్య స్నేహము రోజు రోజుకి పెరిగింది.

శేఖర్ ఎమ్. బి. ఫైనల్ ఇయర్ పరీక్షలు వ్రాసి రూముకి వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. పరీక్షలు బాగా వ్రాసానన్న సంతృప్తికన్నా శాంతికి ఏదో ముఖ్యమైన విషయము చెప్పాలన్న ఆత్రుత పెరిగింది. ఎలా చెప్పాలో అర్థంకాలేదు ఇంతలో అడుగులు చప్పుడికి తలెత్తి చూసేసరికి వదనమువాల్చి నిలుచున్న శాంతి స్వరూపము ప్రత్యక్షమయింది. ఆమె ముఖములోని విషాదరేఖలను చూస్తుండగానే తను చెప్పాలనుకున్నది నోరుదాటి పైకి రాలేదు.

"ఏమిటి శాంతి అలా ఉన్నావ్?"

"అబ్బే ఏమిలేదు రేపు మీరు ఊరికి వెళ్ళిపోతారుగా?"

"అవును అందుకోసం ఈ అవతారమేమిటి"

"అది కాదండి! ఇవ్వాళే మీతో మాట్లాడటం చివరి రోజేమో. ఈ సమయంలో మీకో వార్త చెప్పాలి. దాని వలన మీలో ఎలాంటి భావాలు కలుగుతాయో తెలియదు. కాని మిమ్మల్ని చివరిసారిగా మన స్నేహానికి ప్రతిఫలముగా కోరేది మీ ఆశీర్వాదము ఒక్కటే....?" ఇంకా మాట్లాడ లేక పోయింది శాంతి.

శేఖర్‌కు ఇదంతా అయోమయంగా తోచింది. అసలు తను ఏమి వింటున్నాడో తనకే అర్థంకాలేదు. తన దగ్గర నుండి ఏ జవాబురాక పోయేటప్పటికి ఆమె మళ్ళీ మొదలు పెట్టింది. తనకు వారం రోజుల క్రిందటే పెళ్ళి నిశ్చయమయిందని చెప్పి అతని కళ్ళలోకి చూసి వాడిన ముఖాన్ని వాల్చుకున్నది. శేఖర్‌కి నరాలు బిగుసుకుపోయినట్లనిపించింది.

ఎవరో తన హృదయంలో జ్వాలలు రేపి పారిపోతున్నట్లనిపించింది. ఆజ్వాలలో చిక్కుకొని మండిపోతున్నట్లనిపించింది. కాని అంతలోనే తేరుకున్నాడు. ఆమెకు పెళ్ళంటె తనెందుకు బాధపడాలి? ఆమెతో పరిచయమయిన ప్రతిక్షణము నుండి ఆమెను ప్రేమిస్తున్నాడా? లేక ఆమె కూడా తనని ప్రేమించి విడువలేక బాధ పడుతుందనా? ఈ పరిస్థితిలో తను చేయగలిగిందేమిటి? తన మనసులోని మాటచెప్పి ఆమె జీవితములో కూడా మంటలు రేపడమా? లేక ఆమె జీవితమైనా కనీసం సక్రమంగా నడవాలని కోరుకోవడమా? తను ఒక వారం రోజులు ముందు ఆమెను ప్రేమించినట్లు చెప్పిఉంటే—కాని యిప్పుడవన్నీ తలచుకొని ఏమి లాభం? అతడామెను మనస్ఫూర్తిగా ప్రెమించాడు ప్రేమిస్తాడు. తన ప్రేమాలయములోని పూర్తి స్థానాన్ని ఇచ్చాడు. కాని ఆమె తనను పెళ్ళి చేసుకోలేనంత మాత్రాన తన ప్రేమాలయమునుండి తప్పించుకు పోగలదా? ఆమె తన ప్రేమాలయములో తప్పకుండా ఉండాలి. కాని ఆ రూపముతో కాదు. రూపాన్ని మార్చాలి అప్పుడే అతని ముఖములో విషాదమును నెట్టుకుంటూ బైటకి వచ్చిన చిరునవ్వు గోచరించింది.

"ఏమిటిశాంతి ఇంత మంచి విషయము చెప్పడానికి అంతబాధపడతావు! ఓ? పెళ్ళవగానే పరాయిదానవై నాకు దూర మౌతావనా? కాని నేను మాత్రం నిన్నెప్పుడూ అన్నయ్యగా వెంటాడు తుంటానులే"

"ఏమిటి? శేఖర్! నువ్వు .. నన్ను .... చెల్లాయిగా భావిస్తున్నావా? .... క్షమించు శేఖర్! నిన్ను నేను అర్థంచేసుకోలేక పోయాను...."

"అవును శాంతి! నిన్నునేను మనస్ఫూర్తిగా ప్రేమించాను. కాని ఆ ప్రేమయొక్క అర్థాన్ని కొన్నాళ్ళ వరకు తెలుసుకోలేక పోయాను. నిన్ను మొదట్లో చూసేటప్పుడు నాలో ఏవో భావాలు కలిగాయి. ఏదో తీరనిలోటు తీరినట్లయింది! అందుకే నిన్ను నా హృదయంలో చెల్లాయిగా దాచుకున్నాను. ఎప్పుడూ అలాగే దాచుకుంటాను కాని నువ్వు మాత్రం నిన్ను ప్రేమించే ఒక అన్నయ్య ఉన్నాడనే సంగతి మరచి పోకూడదు. అదే ఇన్నాళ్ళు మన పరిచయానికి ప్రతిఫలముగా కోరేది."

"లేదన్నయ్య! ఎప్పటికి మరచిపోను. నీలాటి మంచి మనసుగల అన్నయ్య జన్మజన్మలకైనా దొరుకుతాడా? ఒకప్పుడు నీ గురించి ఏవేవో అనుకున్నాను కాని నీలో ఇలాంటి పూజ్యమైన భావాలుంటాయని ఊహించలేదు. చిన్నప్పటి నుండి ఎవరిచేతనైనా "చెల్లీ" అని పిలిపించు కోవాలని. ఎవరినైనా "అన్నయ్యా" అని పిలవా లనుకునేదాన్ని కాని ఎవ్వరూ అలాంటివాళ్ళు ఎదురవలేదు. నాకొక అన్నయ్య దొరుకుతాడనే ఆశనే వదులుకొన్నాను. ఇన్నాళ్ళకు నువ్వు అన్నయ్యగా ఎదురయ్యావు. అలాంటి అన్నయ్యను జారవిడుచుకో గలనా...."

"...................."

"ఆఁ! మేము కనిపించక పోగానే మమ్మల్ని మర్చిపోగలవు. ఎప్పుడూ ఉత్తరాలు వ్రాస్తూ ఉంటావు కదూ! ఇప్పుడే కాఫీ తెస్తానుండు" అంటూ శాంతి గది బైటకు నడచింది.

**టి. ముకుందరావు,**

సీనియర్ ఇంటర్, M. P. C.

సమశీలవ్రతయుతులకు
సమధనవంతులకు సమసుచారిత్రులకున్
దమలో సఖ్యమును వివా
హమునగుఁగా కగునె రెండు నసమానులకున్

—నన్నయ

# తోకచుక్కలు - ఉల్కలు

పూర్వకాలంలో ఆకాశం మీద ఏదైనా అసాధారణసంఘటన సంభవిస్తే, అది ప్రపంచానికి కీడు గాని, మేలుగాని సూచిస్తుందని ప్రజలు అనుకొనేవారు మంచి కాంతిగల క్రొత్త నక్షత్రం కనిపిస్తే ప్రపంచానికి సాధారణంగా గొప్పమేలు జరగబోతూందని నమ్మేవారు. గ్రహణంపట్టినపుడు మేలుగాని, కీడుగాని, సంభవించవచ్చునని, అందుచేత ఆ గ్రహణాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోవలసి వుంటుందని, అనుకొనేవారు. తోకచుక్క కన్పిస్తే మాత్రం అది విధిగా కీడును సూచిస్తుందని నమ్మేవారు. దేశానికి చక్రవర్తి చచ్చిపోతాడనో, ప్లేగులాంటి వ్యాధి వ్యాపిస్తుందనో ఏదో గొప్ప ఉపద్రవం సంభవిస్తుందనో, భావించేవారు.

నిజానికి తోకచుక్కలు కనిపించడం అసాధారణ సంఘటనలు కావు. అయితే పెద్ద తోకచుక్కలు కనిపించడం చాలా అరుదు. మీరు ఉత్తకంటితో తోకచుక్కలను చూడలేరు గాని. భూమిచుట్టూ అనేక తోకచుక్కలు వుండటం మాత్రం వున్నాయి. దూరదర్శినులకు, అవి తోకల్లేని కాంతిమంతమైన చిన్న చిన్న మేఘాల మాదిరిగా కన్పిస్తాయి. అసలు అటువంటి మేఘాలు మన కంటికి కనుపించినపుడు తోకలతో కన్పిస్తాయి గనుక వాటిని తోకచుక్కలు అని మనం పిలుస్తున్నాము.

కొన్ని తోకచుక్కలు స్వతస్సిద్ధంగా మన సౌరమండలానికి చెందినవి. అవి ఎల్లప్పుడూ సూర్యుణ్ణి వదలి వెళ్ళవు. మిగతావి సౌర మండలానికి వెలుపల నుండివచ్చి ఒకసారి కనిపించి వెళ్ళి పోతూంటాయి. వాటిలో కొన్ని తోకచుక్కలు మళ్ళీమళ్ళీ తిరిగి వస్తుంటాయి. అవి మళ్ళీ సరిగ్గా ఎన్నాళ్ళకు తిరిగి వస్తాయో మనం చెప్పవచ్చు. ఉదాహరణకు "హేలె" అనే తోకచుక్క (Halley's Comet) 1910 సంవత్సరములో కనిపించింది. అది తిరిగితప్పకుండా1986లో మళ్ళీ కన్పిస్తుంది. క్రీస్తు పూర్వం 170 సంవత్సరాల నుంచి ఆ తోకచుక్క రాకపోకలకు సంబంధించిన రికార్డులు ఉన్నాయి. వాటిని బట్టి చూస్తే ఈ తోకచుక్క 76 సంవత్సరాల కొకసారి కన్పిస్తున్నట్లు తేలుతుంది. కొన్ని తోకచుక్కలు అంతకంటే తరచుగా వస్తూంటాయి. మరికొన్ని అసలు ఎప్పుడోగాని కన్పిస్తుండవు. అవి అసలు వెనుక ఎప్పుడో ఒక్కసారికి మించి వచ్చాయో లేదో కూడా మనం చెప్పలేము.

తోకచుక్కలు తరచు వచ్చినా, ఎప్పుడో ఒకసారి వచ్చినా అవన్నీ సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. అవి బాగా తప్పదైన అండవృత్తాకార మార్గంలో సంచరిస్తూంటాయి. ఈ విధంగా తిరుగుతూండడంలో అవి సూర్యుడి దగ్గర మలుపు తిరిగే టప్పుడు. బుధగ్రహం కంటేకూడా బాగా దగ్గరగా వెళ్ళి మళ్ళీ క్రమేపి ఎక్కడికో చూడడానికి వీలులేనంత దూరానికి సాగిపోతాయి. తోకచుక్కలు సూర్యుడికి బాగా దగ్గరగా వున్నప్పుడు, ఒక నక్షత్ర మండలంనుంచి వేరొక నక్షత్ర మండలానికి కొద్ది రోజుల కాలంలోనే పయనించ గలవు. ఒక్కొక్క పర్యాయం ఒక్కొక్క తోకచుక్క మనకు ఒక వారంపాటు రాత్రిళ్ళుకనిపిస్తూంటుం. . తోకచుక్కలను ఆకాశంలో చూసి కీడుశంకిస్తూ ప్రజలు భయపడుతూ వుండేవారుగదా! అయితే ప్రజలను భయపెట్టే ఈ తోకచుక్కల సంగతి ఏమిటి?

తోకచుక్కంటే అనేక వింత పదార్థాల మిశ్రమం. పొడుగాటి రాతిబండలతో లోహపు బండతో, మంచుతో. ఘనీభవించిన వాయువులతో ఏర్పడిన మిశ్రమ పదార్థాలు కలసిన పెద్దపెద్ద ముద్దలు వాటి తలలు. సూర్య కిరణాలచేత వాటి తలలనుంచి నెట్టివేయబడిన ధూళిధూమములు వాటి తోకలు రోదసీలో దూరంగా వున్నప్పుడు తోకచుక్కకు తోక అనేది వుండదు. అది సూర్యుణ్ణి సమీపించినప్పుడే, సూర్య కిరణాలు తోకచుక్కమీద పనిచేసి దానికి తోక ఏర్పడుతూన్నట్లు కనిపిస్తుంది. ఆ తోకచుక్క వెనకాల పొగలాగ వి స్తరిస్తూ సూర్యుణ్ణి సమీపిస్తున్నకొద్దీ ఇంకా పొడుగ్గా అవుతూంటుంది. తోకచుక్క సూర్యుడి దగ్గర మలుపుతిరిగి మళ్ళీ సాగిపోతూన్నప్పుడు, తోక దాని ముందుకు వస్తుంది. తోకచుక్క తోక ఎప్పుడు సూర్యుడి అవతలవైపున వుంటూంటుంది.

అయితే తోకచుక్క చాలా పెద్దదిగా ఉంటుందా? ఉంటుందనీ, ఉండదనీ కూడా చెప్పాలి. తప్పకుండా అది చాలా చోటుని ఆక్రమిస్తుంది. తోకచుక్క తోక ఒక్కొక్కప్పుడు 5 లేక 10 కోట్ల మైళ్ళవరకు వ్యాపించి వుంటుంది. తోకచుక్క పరిమాణంమాత్రం పెద్దది దాని బరువు బహు తక్కువ. ఒక పెద్ద తోక చుక్కను తీసుకొన్నప్పటికి దానిలోవున్న పదార్థమంతా కలసి భూమి బరువుకంటే చాలా తక్కువగా వుంటుంది. భూమి దానికంటే 10 లక్షల రెట్లు ఎక్కువ బరువుండవచ్చును. అయినప్పటికి తోకచుక్క కొన్ని వేల లక్షలటన్నుల బరువుంటుందని మనం ఎరుగుదుం.

తోకచుక్క అంత తక్కువ బరువుండటానికి కారణం, దాని కణాలు చాలా దూరం దూరంగా వుంటాయి. ఒక ఘనపు మైలుమేర తోకలో ఉన్నంత పదార్థం మన గదిలో ఒక ఘనపుటంగుళంలో ఉన్న గాలిపాటి కూడ ఉండదు. దాని తలకూడా పొందికగా వుండదు. అందులో ఘనపదార్థం గజిబిజిగా వుంటుంది. అనేక టన్నులు బరువుండే పెద్ద తునకలూ, గోళీకాయలంత ముక్కలూ, దుమ్ము నలకలంత పిసరులూ, అన్ని సమ్మిళితమై వుంటాయి. అటువంటి ఖండాలు ప్రతి ఘనపు మైలులోనూ కొద్ది కొద్దిగానే వుంటాయి. అంటే మొత్తం తలలో వున్న పదార్థంకూడ చిందర వందరగానే వుంటుందన్న మాట

పురాతన వస్తు ప్రదర్శనశాలల్లో ఎప్పుడైనా ఉల్కల తాలూకు ఖండాలను మీరు చూచినట్లయితే తోకచుక్క తల ఎటువంటి పదార్థంతో కూడుకొని వుంటుందో తెలుస్తుంది. ఎందుచేతంటే, ఉల్కలు అధమం అందులో చాలాభాగం జీర్ణించి శిధిలమై పోయిన తోకచుక్కలయొక్క తునకలే. మనకు ఒకానొకప్పుడు కనిపిస్తూ వుండే చాలా తోక చుక్కల లోని మంచు సూర్యుడి వేడికి కరిగిపోగా, అవి విచ్ఛేదమై పోయాయన్న సంగతి మనకు తెలుసు. అటువంటి తోకచుక్కల తాలూకు శిలలూ, లోహఖండాలు అవి తిరిగే మార్గంలోనే చెల్లాచెదరై పడి, గుంపులు గుంపులుగా గిర్రని అలాగే తిరుగుతుంటాయి. నేటికీ తిరుగుతూనే వున్నాయి.

ప్రతిసంవత్సరం ఆగస్టునెలలో, ఆకాశం స్వచ్ఛంగా వున్న రాత్రులలో ఒక డజను లేక రెండు డజన వరకూ ఉల్కలు పడుతూండటం మనం చూడవచ్చును. వాటిని చూసి నక్షత్రాలు రాలి పోతూన్నాయని కూడా మనం భ్రమపడుతూంటాం. ఉల్క పడుతున్నప్పుడు మనకు కాంతిమంతమైన వెలుగు జీర కనిపిస్తుంది. దానికి కారణం, ఉల్కలుమన వాతావరణపు పొరను ప్రవేశించినపుడు, దానిలో రాపిడి చెంది, ఆ వేడికి దారిలోనేమండి పోతాయి. [ఉల్కలు మన వాతావరణంలో గంటకు 30,000 మైళ్ళకు మించిన వేగంతో పడుతూంటాయి.] ఉల్కలు పడుతూన్నప్పుడు ఎంతో అందంగానూ, విచిత్రంగానూ కనిపిస్తాయి. అవి బాణసంచాను గుర్తుకు తెస్తాయి. మనకు ఉల్కాపాతం ఆగస్టు నెలలోనే ఎక్కువగా కనిపించడానికి కారణముంది. ముఖ్యంగా ఆ నెలలో భూమివెనుక ఎప్పుడో ఒక తోకచుక్క అనుసరించిన మార్గాన్ని దాటుతూంటుంది. ఆ తోకచుక్క తాలూకు శిథిలఖండాలు ఇంకా ఆ మార్గాన్ని అనుసరించి తిరుగుతూనే ఉంటడం మూలాన అవి మన వాతావరణంలోకి చొచ్చుకురావడం ఆ నెలలో ఎక్కువగా సంభవిస్తుంది. అటువంటి మార్గాన్ని మనం ఉల్కా పథం (Meteor Track) అంటాం.

అయితే ఒక ఆగస్టు నెలలోనే ఉల్కలు పడుతూండటం మీరు చూడగలరు అనుకోకండి. ప్రతి రాత్రి ఒకటో, రెండో ఉల్కలు పడుతూండడం మీరు గమనించవచ్చు. ప్రతిరోజు కొన్ని లక్షల ఉల్కలు భూమియొక్క వాతావరణంలోకి ప్రవేశిస్తూవుంటాయి. రమారమి అవన్ని కూడా బఠానీలకంటే చిన్నవిగా ఉంటాయి. అందుచేత అవివేడెక్కి మండినపుడు వచ్చేకాంతి బహుతక్కువగా వుంటుంది. చాలా భాగం మనకు కనిపించనే కనిపించవు.

ఉల్కలు భూమి యొక్క వాతావరణంలో 40 మైళ్ళను దాటి రావటమనేది బహు అరుదు ఎవ్వదైన ఒక్కొక్కటి వాతావరణాన్నుంచి ఎలాగో బతికి బయటపడి భూమిని చేరుకోవచ్చు ఈ విధంగా భూమిమీదపడినదానినిమనంఉల్కాలము (Mateorite) అని పిలుస్తాం. న్యాయంగా, ఉల్కాలము చాలా చిన్నవిగా ఉంటాయి. కాని కొన్ని టన్నుల బరువుండేవి కూడా లేకపోలేదు.

నూటికీ కోటికి ఒక్కసారి పెద్ద ఉల్క భూమి మీద పడటం సంభవిస్తుంటుంది. అప్పుడు దాని కాంతి

పట్టపగలే బ్రహ్మాండంగా కనిపిస్తుంది. అటువంటి 'అంతరిక్షం నుండి విరిగిపడిన కొండ ఆకాశంలో మండుతున్నప్పుడు దాని జ్వాలలు ఏకంగా కొన్ని రాష్ట్రాల వరకూ కనిపిస్తాయి. అలాంటివి తరచు గాలిలోనే ప్రేలిపోయి, దాని తాలూకు శిలాఖండాలు లోహఖండాలు వందలాది ఎకరాల నేలమీద చెదిరి పడతాయి. పెద్ద ఉల్కలు గత లక్ష సంవత్సరాలలో పేరుకు కొన్ని మాత్రమే భూమిమీద పడ్డాయి. ఒకటి ఆరిజోనాలోని ఉల్కా బిలాన్ని (Meteor Crater) ఏర్పరచింది. మరొకటి పదివేల సంవత్సరాల క్రిందట ఉత్తర కెనడాలో పడి, రెండు మైళ్ళ వెడల్పుగల బిలాన్ని చేసింది. అయితే, అటువంటి ఉల్కా ప్రాంతాలు చాలా అరుదు.

గంగాధర్, యం.
ఇంటర్ (ద్వితీయ)

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

ASSOCIATIONS WEEK

# SCIENCE DAY



Chief Guest :
Dr. Nagabhushana Rao



Mr. Raghuram conducts the Science Quiz



"Alludu"



"Loguttu"



"Prema Lekhalu"

VIJAYAWADA

## ASSOCIATIONS WEEK

# ARTS DAY



Chief Guest : Mr. Vavilala Somayajulu



Guitarist Sastry



" Dongalu - Doralu "



" Pattalu Thappina Bandi "





# COLLEGE DAY



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

President :
**Mr. N. P. Sen.**
Principal, Administrative
Staff College, Hyderabad.



" Desamunu Preminchumanna "

PRINCIPAL'S REPOR



LIBRARY
VIJAYAWADA

# COLLEGE DAY ENTERTAINMENT



" An Evening in Paris"



" Prathi Dwanulu "



" Mallamma Devi Usuru "



# అతకని బ్రతుకులు

ఏమిటిది రాము ? చీకట్లో లైటు వేయకుండా అలా తారట్లాడతావే ? అమ్మకు తెలీకుండా వెళ్ళి పడుకోవాలనా ? ఏం తెలిస్తే ? నీరాక రెండుగంటలకని అమ్మకు తెలీదనా నీఉద్దేశం, లేకపోతే అయిన పుండు మీద కారం చల్లుట యెందుకనా ? మెల్లిగా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి పడుకుంటున్నావు.

ఊహు ! నా ఉద్దేశం అదిగాదు మల్లికా ! నిద్రపోయేవాళ్ళను డిస్టర్బ్ చేయటం ఎందుకని మెల్లగా వెళ్ళుతున్నాను. అయినా నువ్వు ఇంతరాత్రి వేళ ఇక్కడెందుకున్నావ్ ? అమ్మకెలావుంది ?

ఎట్లావుంటే నీకేం నీ ఫిలాసఫీ నీది. నీ కోసం పరితపించేవాళ్లున్నారని నీకు తెలిస్తేగా. తెలిసినా అనుగుణంగా సంచరిస్తేగా.

అవును ! నేను సంచరించను. ఎందుకు సంచరించాలి ? నేను బ్రహ్మచారిని. బంధాలు లేనివాణ్ణి ఉన్నది ఒక్క అమ్మ మాత్రమే. ఆమెకుకూడా యిప్పుడు లోటేముంది. అయితే ఈ రోజు కొంచెం సుస్తీ చేసింది రేపే వెళ్ళి డాక్టర్ని తీసికొస్తాను. దట్సాల్.

డాక్టర్ని తీసికొస్తాను. అని యెంత తేలిగ్గా అన్నావు రాము డాక్టరు వస్తాడు, ఆయనేవో మందులిస్తాడు. అంతమాత్రాన ఆమె ఆరోగ్యం కుదుట పడుతుందని నమ్మకమేమిటి ? డాక్టరు ఇచ్చేమందులవల్ల బాహ్యంగా మాత్రమే బాగుపడగలరు. అంతర్గతానికి మందులు ఆత్మీయతవల్లనే కుదురుతాయి. నీ గుణాలు మార్చుకొనేవరకూ అమ్మ ఆరోగ్యం బాగుపడేది లేదు. అయితే డాక్టర్ ఇచ్చే మందులవల్ల ఏదో కొంచెం బాగుపడట్టు కనిపించవచ్చు అంతేగాని, అసలు బాధకు మందు నీ మార్పే. నువ్వు మారాలి. ఇంటి పట్టున వుండాలి. ఆమె చెప్పినట్లు చేయాలి. ఆమె కుదిర్చిన పెండ్లి చేసుకోవాలి ఆమె కళ్ళెదురుగా చిలకాగోరింకల్లా మీరిరువురు కాపురం చెయ్యాలి. అప్పుడు .... అప్పుడే మీ అమ్మ బాగుపడేది.

మారుతాను. ఇంటిపట్టునే వుంటాను. ఆమె చెప్పినట్లే వింటాను. నాకు బాధాకరమైన ఆమెకు తీర్చలేని ఋణం వల్లనైనా ఆమెకు అనుగుణంగా నడుస్తాను. కానీ తర్వాత నువ్వన్నావే ! పెళ్ళి అది మాత్రం కుదరదు. నేను చేసికోను, అమ్మ బ్రతికివుండే కొద్ది కాలం ఆమె సంతృప్తికోసం యెవతినో పెండ్లి చేసికున్నంత మాత్రాన ఆమె నా హృదయపీటాన్ని అలంకరించగలదా ? తెలిసీతెలియని మరియొక అమాయకపుజీవిని ఈ నరకకూపములోనికి దింపమంటావా? మాట్లాడవేం ? ఈ పెళ్ళివిషయం కాకుండా ఇంకేం చెప్పినా వింటాను .... చెప్పు.

ఏమిటో మారతాడట పెళ్ళిమాత్రం చేసికోడట. ఇక తాను మారిందేమిటో. తింటం, ఫ్రెండ్సుతో తిరగటం. పేకాట, తాగుడు, ఇవన్నీ శాశ్వతానందాలు అనుకుంటున్నావు. కాని అది నలుగురుమెచ్చే జీవితం గాదురాము! నీ వొక్కసారి వెనక్కి తిరిగి చూసుకో. లోకం నిన్నుగూర్చి యేమనుకుంటుందో తెలిసికో ! తరువాత అదే మంచి అనుకుంటే సాగించు.

ఆహా ! లోకం, ఏదీలోకం, ఏమిటి లోకం మల్లికా! లోకం సంగతి మనమెందుకు పట్టించుకోవాలి. అది మనలనుగూర్చి పట్టించుకుంటే పట్టించుకోనీ. లేనిపోని బాధలు నెత్తిన వేసికొని బాధ పడుతుంది లోకం. నేను మాత్రం పట్టించుకోను. చూడను. ఏం ! మనిద్దరం హైస్కూలు వరకు కలసి చదువుకున్నాం నీవేనేనుగ, నేనేనీవుగ సంచరించాముగదా, నీకు, నాకు మనసులంటూ వున్నాయని వాటికికూడా ఆశలుంటాయని, వాటిని సంప్రదించాలనీ తెలీదా మీ నాన్నకు ? నీకు ఇరవైఏండ్లు వచ్చేదాకా పెండ్లి చేయలేదని మాత్రం మీ నాన్నమీద నింద వేస్తుందా ? మీ నాన్నమాత్రం చవగ్గా వచ్చింది గదాయని ఏదో సంబంధం కుదిర్చి తన పని అయింది అన్నట్లు చేతులు దులుపుకొని హాయిగా శాశ్వతంగా నిద్రపోయాడా. నిన్ను కట్టుకున్నవాడు క్షయజబ్బు వున్నా చెప్పకుండా నిన్ను పెళ్ళి చేసికొని ఆ తరువాత నిన్ను ఏ కాకిని చేసి వెళ్ళిపోయాడా ! పెళ్ళిఅయి సంవత్సరం తిరక్కుండానే తిరుగు టపాలా పుట్టింటికి చేరిన నిన్ను చూసి కుళ్ళి కుళ్ళి కృశించిందా మీ అమ్మ. నీవు

యివన్నీ చూడలేక, చూస్తూవుండలేక విరాగినివైనావా! ఈ పరిస్థితులను చూస్తూ నన్ను పెళ్ళి చేసికొని హాయిగా వుండమంటావా ? మాట్లాడవేం ? పెండ్లి చేసికొని నేనేంచెయ్యాలి ? ఇంత విషం పుచ్చుకోవాలి. ఆ తరువాత అది, నీవు కలిసి అక్కా చెల్లెళ్ళలాగా హాయిగా మాటామంచీ చెప్పుకుంటారా : ఆ పని చేస్తానంటే. నేను ఈ పని చేస్తాను.

ఛా ! రామూ : ఏమిటీ మాటలు ? నీవు విషం ఎందుకు పుచ్చుకోవాలి? హాయిగా కాపురం ఎందుకు చేయకూడదు? నా గురించి నీ జీవితం ఎందుకు నాశనం చేసికోవాలి? అయినా నీవు నేను ప్రేమించుకున్నామా ? పెండ్లి చేసుకుందాం అని ఎప్పుడైనా అనుకున్నామా ? లేదే! మరి నీవెట్లా ఊహలు పెంచుకున్నావ్ ?

ఆఁ ఏమి నాటకం! అనుకోకపోతే మాత్రం నీకు మనసులో లేదా ? కాకపోతే సినిమాల్లోలాగా డ్యూయట్లు పాడుకో లేదంటావు, లవ్ లెటర్స్ వ్రాయ లేదంటావు. మీ అమ్మా నాన్నా లేనప్పుడు నేను రహస్యంగా మీ గోడ దూకి వచ్చి నీతో ప్రేమకలాపాలు సాగించలేదంటావు ? సాగించటం సభ్యత అంటావు. ఊఁ అవును. నీవు నన్ను ప్రేమించిందీ నేను నీకు మనసిచ్చిందీ తెలుసుగా, నేను నీకు వ్యక్తపరచలేక పోతే నీవే నాకు కాలేజీకి లెటర్ వ్రాయవచ్చుగా. కనీసం నీకు సంబంధాలు చూస్తున్నప్పుడన్నా నాకు ఇన్‌ఫారం చేసివుంటే ఇంత రగడ జరుగక పోయేదిగా?

నేను ఇన్‌ఫారం చేయాలట. ఇదెక్కడన్నా జగతులో వుందా రాము ? ఏ ఆడపిల్లనా, తనకు సంబంధాలు చూస్తున్నారని తనకు ఇష్టం లేదని, వచ్చి స్వంతం చేసికోవలసిందని వ్రాయగా విన్నావా! అయినా నేనెట్లా వ్రాయను. వెళ్ళేటప్పుడు నాకు నీ అడ్రస్ ఇచ్చి వెళ్లావా ? అదృష్టవశాత్తు ఒకనాడు మీ అమ్మగారు యింట్లో లేకపోతే పోస్టుమేన్ నీ లెటర్ మా యింట్లో యిస్తే ఫ్రమ్ అడ్రసు వల్ల నీ అడ్రసు తెలిసి పెండ్లికి శుభలేఖ మాత్రం పంపగలిగాను. అప్పటివరకు నాకు నీ అడ్రసు తెలియదు. ఎవరిని అడగాలి. ఫలానా ఆయన అడ్రస్ యిమ్మని మీ ఫ్రెండ్స్‌నా ? లేక మీ అబ్బాయి అడ్రస్ యివ్వండీ అని మీ అమ్మనా ?

పోనీ పెళ్ళికి రెండురోజులు ముందొచ్చావుగా నాన్నా ఆయన నాకు నచ్చలేదు. అని మీ నాన్నకు చెప్పలేకపోయావా ?

ఛ. అంత అసభ్యంగా మాట్లాడకు రామూ! పెండ్లికి పెండ్లివారొచ్చాక, అన్ని ఏర్పాట్లు జరిగాక అప్పుడు "నాన్నా ఆయన నాకు నచ్చలేదు ,ఈయన్ని కుదుర్చు అనటం సభ్యతేనా ? విధి ఎట్లా రాసిపెట్టి వుంటే అంతే జరుగుతుంది. మనం నిమిత్త మాత్రులం అని ఊరుకున్నాను.

ఆహా ! సభ్యత, అసభ్యత అని ఎంత చక్కగా మట్లాడుతున్నావు మల్లికా! నాకు ఈయన యిష్టంలేదు మరొక ఆయన్ని పెండ్లి చేసుకుంటాను అని చెప్పటం సభ్యతకాదు. కాని యిష్టంలేనివాణ్ణి పెండ్లిచేసికొని, అసంతృప్తితో అతనికి భార్యగా నటించటం సభ్యతఅంటావు పెండ్లిచేసికొనేది యెందుకు? పగలల్లా కష్టపడి వచ్చిన తనకు హాయిగొలిపి, మనస్సుకు విశ్రాంతి చేకూర్చి, మనస్సులోని కష్టసుఖాలు చెప్పుకొని మనస్సును తేలిక పరచుకొనేందుకు. కష్టసుఖాలు పాలుపంచుకొనే ఆత్మీయురాలు వున్నదని ప్రతి క్షణం గుర్తుచేసికొనేందుకు. ఇష్టంలేని పెళ్ళి చేసికొన్న ఆడది యివన్నీ చేయగలదా ? ముమ్మాటికి చేయలేదు. అలా నువ్వు భార్యగా నటించడం సభ్యత అంటావు, రా .... ఇప్పటికైనా కళ్లు తెరు, లోకంగూర్చి భయపడకు. లోకం గొర్రెమెంటాలిటి కలది. మనము జడిసినట్లు కనిపించామా మనల్ని కనీసం హాయిగానన్నా నిద్రపోనీదు. మనం ఉరిమి చూశామా మన జోలికి చచ్చినా రాదు. అయినా ఈ కల్చరల్ సొసైటీలో విధవా వివాహాలు ఏమీ వింతగాదు నా దురభ్యాసాలు మానివేస్తాను. నీవు మరొకరితో కొంతకాలం కాపురం చేసి వచ్చినా ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపో ! క్రొత్త జీవితాన్ని ప్రారంభిద్దాము, ఇద్దరం వివాహం చేసికుందాము. అమ్మకూడా చాలా సంతోషిస్తుంది.

నాకాఅదృష్టంలేదు రామూ! నీ విశాల సంస్కృతిని అర్థం చేసికొన్నాను. కాని నాకాయోగ్యతలేదు. నీకు దూరందూరంగా వుండేది అందుకే. ఈ వేళ అత్యవసరం అయింది గనుక మీ యింటికి వచ్చాను. కానీ నాకసలు ఇష్టంలేదు. నన్ను క్షమించు. నాకా అర్హత లేదు. ఇంతకుమించి చెప్పలేను. నా భర్త వ్యాధి నాకు కూడా పొడసూపింది .... ....

టి. హెచ్. సిల్వెష్టర్,

బి. కామ్., (ద్వితీయ)

# ఈనాడు రైలు ప్రయాణం

రెండవ నంబరు ప్లాట్‌ఫారం జనంతో కిక్కిరిసి అంతా హడావుడిగా ఉంది. కాఫీ, బిస్కెట్ కేకలతో చుట్ట, బీడి, సిగరెట్ నినాదాలతో ప్లాట్ ఫారం మారు మ్రోగుతూంది. సీజను టిక్కెట్లమీద తిరిగే విద్యార్థులు అమ్మాయిలను చూస్తూ కాలం గడప సాగారు. అనౌన్సింగ్ మైకునుండి "గుంటూరు వెళ్ళే పాసింజరు పది నిమిషములు ఆలస్యముగా వచ్చును." అను మాటలు వినపడిన ముప్పై నిమిషములకు గాని గుంటూరు పాసింజరు రాలేదు. రైల్వేవారి పంక్చుయాలిటీని" మనసులోనే అభినందించాను.

గంటనుండి గుంటూరు పాసింజరు కోసం వేచి ఉన్న నేను, రైలు రాగానే విజృంభించి కిటికీ దగ్గర సీటు సంపాదించ గలిగాను. నిముషములలో సీట్లు నిండటము కొందరు నిలబడటము చూచి అదృష్టవంతుణ్ణనుకొన్నాను. కాని చెవుల దగ్గర ప్రభ, పత్రికా, వీక్లీ" అను నినాదముతో నా ఊహ సరియైనది కాదని నిర్ధారించు కొన్నాను. కిటికీ దగ్గర కూర్చున్నందుకు నన్ను నేను నిందించుకొని వ్యాపారస్తులను ప్లాటుఫారం మీద తిరుగుటకు అనుమతించిన రైల్వే వాళ్ళను మనసులోనే నిందించాను

లేని ఓపిక తెచ్చుకుంటూ రైలు కదిలింది. సాయంత్రమవటం చేత చల్లని గాలులు కిటికీ నుండి ముఖాన్ని తగులుతూనే శరీరాన్ని జలదరింప చేస్తున్నాయ్. విండో గ్లాస్ వేయటానికి సంసిద్ధుడనై ఉపక్రమించాను.

"అసలే ఉక్కపోస్తుంటే అదెందుకు వేస్తావు నాయనా" ఒక ముసలమ్మ ఏడుపు.

"ఈ సారి కిటకీ దగ్గర కూర్చుంటే నిన్ను చంపేస్తాను అని శరీరానికి ఒక వార్నింగు ఇచ్చాను.

ఎదుట కూర్చున్న దేశభక్తుడొకడు పేపరు తిరగవేస్తూ "మన దేశానికి బాగుపడే యోగం లే"దని జోస్యం చెప్పి ఊరుకున్నాడు. వెంటనే ఖద్దరు చొక్కా ఖద్దరు ధోవతి కట్టుకున్నాయన కూర్చున్న వాడల్లాలేచి "మన ఇందిరమ్మ (ఇందిర వాళ్ళ బంధువైనట్లు) ప్రయత్నాలన్నీ వమ్ము చేస్తున్న ప్రతిపక్ష వీరులనవాలి గాని ప్రభుత్వ లోపం ఏమీ లేద"ని వ్యాఖ్యానించాడు.

"చచ్చాంరా బాబూ అని అనుకోక ముందే అతను మన ఇందిరమ్మ రాణి రుద్రమ్మ అహల్య, ఝాన్సీ భాయిలకు ఏ మాత్రం తీసిపోదు అని రీసెర్చి చేసిన వాడి ముఖం పెట్టాడు. పొగాకును చుట్టగా చుట్టుకొంటున్న ఒక పెద్ద మనిషి "ఎందుచేత" అని అతనికి ఎంకరేజి ఇవ్వసాగాడు. రైలు కృష్ణ బ్రిడ్జి మీదకు వచ్చింది. ఖదరుధారి ఉపన్యాసం కంటే బ్రిడ్జి మోతే నయమనిపించింది. బ్రిడ్జి దాటగానే మహానుభావుడు "ఇందిరమ్మ రామరాజ్యం తప్పక తెస్తుంది. నెహ్రూ అంతటి వ్యక్తి బ్యాంకులను జాతీయం చేయలేకపోతే మన ఇందిరమ్మ ఆపని చేసింది. "బ్యాంకుల జాతీయకరణ వలన మనకెంత లాభం?" అంటూ ఒక్కొక్క లాభాన్నే ఏకరువు పెట్టసాగాడు.

"ఆ ! సుప్రీమ్ కోర్టు కొట్టి వేసిందిగా" ఒక ప్రతిపక్ష యోధుని అవహేళన.

"సుప్రీం కోర్టు కొట్టివేస్తే ఏమండి మన రాష్ట్రపతి. ఆయన నిజంగా అభ్యుదయవాది. వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసాడు" పట్టు సడల నియ్యటం లేదా ఇందిరా భక్తుడు.

కనీసం 'సారడిన్' కొననందుకు నన్ను నేను నిందించు కొని టైమ్ ఎక్కడుందిలే అని సరిపెట్టుకొన్నాను.

'మాజీరాజుల భరణాలు రద్దు చేయడం దేశానికి ఎంత లాభం. అసలు....'

'ఆ.... అదికూడా సుప్రీంకోర్టు కొట్టి వేసిందిగా' ప్రతిపక్ష వీరుని అవహేళనాస్వరం.

అసలీ కోర్టులంతా వింటాయిగాని చూడవు. అసలు మన దేశానికి ప్రజాన్యాయస్థానాలు కావాలి. మొన్న నా కేసులో....' అంటూ ఉండగానే కృష్ణ సిమెంటు హాల్టు రావటము అతను దిగి పోవటము జరిగినై.

'హమ్మయ్య ! శని విరగడైంది.' అని గట్టిగా ఊపిరి పీల్చుకొన్నాను. రైలు కదిలింది.

"టిక్కెట్టు కొన్నావట్రా" ఒకని ప్రశ్న.

"నా వెజు కొంటే కదూ నేను కొనడానికి" జవాబు. విస్తుపోయాను.

"టి. సి. పట్టుకొంటే నీ మిరపకాయల బస్తాతో సహా రాజమండ్రి వెళ్తావు."

"టి. సి. లందరు నా మేనమామలు. ప్రజా ప్రభుత్వం కనుక నాకు ఈ రైలులో వాటా (Share) ఉంది.అందువలన టి. సి.లు నన్ను పట్టుకోరు."

నిర్లక్ష్యంతో కూడిన జవాబువిని మొదటివాడు నోరు మూసుకున్నాడు.

"రెండు జాకీలు, ఒక జోకరు, జోకరుమీద పెట్టిన డబ్బుకు రెండంతలిస్తాను లేకపోతే నేను తీసు కొంటాను" అంటూ ఒకతను మూడు పేకముక్కలను విచిత్రంగా ఆడిస్తున్నాడు. నలుగురైదుగురు అతని మనుషులే కాబోలు అమాయకుల చేత ఆడించి డబ్బు గుంజుతున్నారు

వీళ్ళను విచ్చలవిడిగా విడిచి పెడ్తుందే మన ప్రభుత్వం అని అనుకొని ఇందిరా భక్తుని మాటలు మననం చేసుకొన్నాను. రైలు మంగళగిరిలో ఆగింది. మూడుముక్కలవాళ్ళు దిగిపోయారు.

రైలు కదులుతుండగా టి. సి. ఎక్కాడు. టిక్కెట్లు చెక్ చేసి మిరపకాయల బస్తా స్వంతదారునికి తగిన శాస్తి జేసి జరిమానాతో సహా వాళ్ళబాబుచేత గూడా డబ్బులు కట్టిస్తాడనుకొని సంతోషించాను.

ఎవరివీ మూటలు. ఎవరిదీ మిరపకాయల బస్తా అంటూ టి. సి. రౌద్రాకారముతో అరుస్తున్నాడు.

ఇతను టిక్కెట్లు చెక్‌చేయడేంటబ్బా అని అను కొని అసల విషయం గ్రహించిననాకు నిరాశే ఎదు రైంది.

"నాదేబాబు మిరపకాయల బస్తా" అంటూ అతను ఒక రూపాయ టి. సి. గారి చేతిలో పెట్టాడు

"నేనలాంటివాడిని కాను" కొంచెం నెమ్మదిగా టి. సి. ఉవాచ.

"మీ బోటి వాళ్ళు అలాగంటే మేము బ్రతికే దెట్లా? కొంచెం మిరపకాయలు గూడా పట్టుకెళ్ళండి"

"నేనలాంటి మనిషిని కాను" ఇంకా మెత్తబడిన స్వరం. ఎవరో మూలనుంచి "టి. సి.గారు రూపాయ కోసం ఆశపడే మనిషికాదు.... రెండు రూపాయలు. వాళ్ళసలు రూపాయమనుష్యులేకాదు.

టి. సి. ముఖారవిందంలో ఒక మందహాసం. పర మార్థం గ్రహించినభక్తుడు రెండురూపాయలు ముడుపు చెల్లించుకొని కొన్ని మిరపకాయలు టి. సి. గార్కి ఇచ్చాడు.

'ఇవేం చాల్తాయిరా' అంటూ ఇంకొక గుప్పెడు మిరప కాయలు 'కొసరు' గా పుచ్చుకొని వేరొక పెట్టెలోని 'లగేజీ' చెక్ చేయటానికి నంబూరు స్టేష నులో దిగాడు.

ఒక స్థూలకాయుడు, పళ్ళుపొడుగు, పెద్దబొజ్జ గలిగిన అందగాడు మా పెట్టె లోనికి అతికష్టంమీద ప్రవేశించాడు. అప్పటికే రైలు చాలావరకు ఖాళీఅవ బట్టి అతనికి కూర్చొనటానికి స్థలం దొరికింది. రైలు కూత వేసుకుంటూ కదిలింది.

'ఏవూరు బాబు! ఏం పనిమీద వెళుతున్నారు.'

'ఏం పనిమీదయితే వీళ్ళకేం ఊరుకోరు' అని విసుగు కొన్నాను.

'మాదా - సలు విశాఖ లేండి. ఇక్కడ రెవిన్యూ ఇనస్పెక్టరుగా పని చేస్తున్నాను. అసలేం జరిగిం దంటే ...'

'ఈ భారతమంతా ఎవరడిగారబ్బా' అని ఆక్రో చిస్తున్నాను.

'నన్ను క్లర్కునుండి రెవిన్యూ ఇనస్పెక్టరుగా ప్రమోట్ చేశారు. రెణ్ణెల్ల పిదప ఎవరో మంత్రి గారి రెకమెండేషను గల అనర్హుడికి ఆ పోస్టుఇచ్చి నన్ను రివర్టు చేశారు. నేనూరుకుంటానా! ఆర్నెల్లు సెలవు పెట్టి కోర్టులో....కాదు....హైకోర్టులో పిటి షన్ పెట్టి 'స్టే' తెచ్చానంటే నమ్మండి. కాని నెలైన తర్వాత అది తీసారు నేనూరు కొంటానా .... ఫలానా ఎమ్. ఎల్. ఎ. గారు, ఆయనగార్కి చాలా పలుకు బడి ఉందిలెండి....'

ఇప్పటి దాక రెకమండేషన్ అభ్యర్థు లనర్హులని ఈయన గార్కి కూడ రెక్....నా"

"ఆ.... ఆయన గారు శాసన సభలో అదీ ముఖ్య మంత్రిగారిఎదుట నావిషయంఎత్తారు. మొన్నఆదివారం మూడవ పేజీలోని నాల్గవ కాలంలోవేసింది నాగురించే లెండి. ముఖ్యమంత్రిగారు నాకు జరిగిన అన్యాయానికి చాల బాధపడ్డారని మా M. L. A గారు చెప్పారు. పోస్టు, సెలవు జీతము రెండూ వచ్చేవిధంగా ముఖ్య మంత్రి గారు ఏర్పాటు చేస్తున్నారట. అందుకే గుంటూరు వెళ్తున్నా" అని "చూస్కోనా తడాఖా"

అన్నట్లు ఒక ఫోజుపెట్టి మరలా "అంతకు పూర్వం ఈ గవర్నమెంటువారు నా బావమరిది....

అంటూ ఉండగానే గుంటూరు వచ్చింది. అందరూ సామాన్లు సర్దుకొంటూ ఆయన ఉపన్యాసం నిర్లక్ష్యం చేసేసరికి ఊరుకొన్నాడు.

నేను దిగి టిక్కెట్టు టిక్కెట్ కలెక్టర్ కిచ్చి 'సారడిన్' కోసం మందుల షాపు వైపు నడక సాగించాను.

—ఎవరిని ఉద్దేశించి వ్రాసినది కాదు—

బి శామ్యూల్ జాన్సన్,

బి. యస్సి. (ప్రథమ).

# కళంతా కలయేనా?

"మధూ! మధూ! హర్టీ కంగ్రాచ్యులేషన్స్! యు గాట్ ఫస్ట్ ప్రైజ్ ఇన్ పెయింటింగ్! హర్టీ కంగ్రాచ్యులేషన్స్!"

రమేశ్ అనే మాటలు నాకు వినిపించటంలేదు. వాడి మాటలు నన్ను వుక్కిరి బిక్కిరి చేసున్నాయి. కనీసం థ్యాంక్సు చెప్పటానికికూడా తోచలేదు. మన స్సంతా ఆనందంతో నిండిపోయింది.

"నిజమా? రమేశ్! నిజంగా నాకు ఫస్ట్‌ప్రైజ్ వచ్చిందా?"

"నిజంరా మధూ, నీకే ఫస్ట్‌ప్రైజ్ వచ్చింది. ఫాదర్ చెప్పారు. నీవు పెయింట్ చేసిన 'లతాంగి' చిత్రానికి యూనివర్‌సిటీవారు ప్రథమ బహుమతి యిచ్చారట. అంతేకాదు, ఆ చిత్రాన్ని యిండియా తరఫున జపాన్ ఎక్స్‌పో 70 కి పంపుతున్నారట. విష్ యు బెస్ట్ ఆఫ్ లక్ దేర్ ఆల్సో. మరి నాకు పార్టీ యిప్పించవురా?"

"థ్యాంక్యూ రమేశ్ థ్యాంక్యూ! నేను నా చిత్రం అంత బాగుంటుందనుకోలేదు వెళ్దాం పద. కాఫీ తాగి వద్దాం."

"ఏమిట్రా రమేశ్! నా కాళ్ళు వణుకుతున్నవి. అసలు తొందరగా నడవలేక పోతున్నాను?"

"ఏమీ లేదులేరా. ఎక్కువ సంతోషంలో అలా అని పిస్తుంది. హోటల్ వచ్చింది. వేడి వేడి కాఫీ త్రాగితే అంతా పోతుంది. పద" అంటూ హోటల్లోకి దారి తీశాడు రమేశ్.

"ఏరా మధూ? కనీసం ఆ చిత్రాన్ని నాకు చూపించ కుండానే పంపివేశావేరా? అయినా మీ లాంటి చిత్ర కారులెక్కడ, మే మెక్కడ?"

"అదేం కాదురా! మామూలుగా ఫాదర్ కిచ్చాను. మన కాలేజీ చిత్రకళా ప్రదర్శనకని. ఫాదరు, ఈ చిత్రం చాల బాగుంది, యూనివర్‌సిటీ ప్రదర్శనకు పంపుతాను! అని అన్నారు. అంతేరా! యిక ఆ తరు వాత విషయం గురించి అసలు నాకేమీ తెలియదు."

"ఇక వెళ్దాం పద" మధు బిల్లు చెల్లించాడు. ఇద్దరూ బయట పడ్డారు.

యాంత్రికంగా నడుస్తున్నాడే కాని మధుమనస్సు ఏవేవో ఆలోచనలతో నిండిపోయింది.

పెయింటర్, పెయింటర్ అని ఎగతాళి చేసే వాళ్ళం దరికీ యిప్పుడు బాగా బుద్ధి వచ్చేటట్టయ్యింది. వాళ్ళం దరూ సిగ్గుతో, ఈర్ష్యతో తలలువంచుకునేపని జరిగింది. ఒక్కొక్కసారి నాకు ఏడుపు వచ్చినంత పనయ్యేది.

ముఖ్యంగా శేషుగాడు, రాంబాబు వాళ్ళు ఎప్పుడు ఎగతాళిచేసి ఏడిపిస్తుంటారు. ఎప్పుడన్నా బొమ్మలు గీసి ఎలా వున్నాయిరా అని వాళ్ళకు చూపించితే "నీ ముఖంలా వున్నాయి అంటారు. ఇప్పుడు వాళ్ళం దరు సిగ్గుతో తలలు వంచుకుంటారు. యింక నన్ను ఎవరూ ఎగతాళి చేయరు.

ఏ ఒక్కరు నా చిత్రకళానైపుణ్యాన్ని మెచ్చుకొని నాకు ప్రోత్సాహ మివ్వలేదు. అందుచేతనే యింత వరకు అభివృద్ధి చెందలేక పోయాను. కళానిధియైన ఫాదర్ ప్రోత్సాహంతో నేను యిప్పుడు అభివృద్ధి చెందగల్గాను. ఇప్పుడు అందరు పొగుడుతారు. రోజాకు తెలిసిందో! తెలియలేదో. ఏమని పొగుడు తుందో! నాకు తెలియకుండానే నా మనస్సు ఏవేవో ఊహలలో తేలిపోయింది. పరిసరాలు గ్రహించే పరి స్థితిలో లేను. రమేశ్‌వెంట నడుస్తున్నాను అంతే.

"ఏరా నాయనా! ఏలోకాల్లో వున్నావు. మేలుకో నాయనా మీ ఫ్రెండ్ రోజా వస్తుంది. యిప్పటివరకు నీ వాలకంచూసి దారినిపోయే వాళ్ళందరు ఎగాదిగా చూస్తున్నారు. కొంచెము సర్దుకొని నడువు. నిన్ను చూస్తుంటే ఎలా వుందంటే జానపద చిత్రాల్లో మణి దొరికినప్పుడు మేఘాల్లోగుండా విహరించిపోయే కాంతారావులా గున్నావు!

"ఏమి మాటలురా అవి? యింక ఆపరా రెమి, రోజా వస్తుంది."

"చిత్రకళా ప్రథమబహుమతిగ్రహీత శ్రీమధు గారికి అభినందనలు" నాటకీయ శైలిలోవున్న ఆ మాటలు వింటుంటే నాకు సిగ్గు వేసింది.

"ఏమండోయ్ మిమ్మల్నే."

"థ్యాంక్సు రోజా."

"మధూ!సాయంత్రంమీటింగుఅయిపోయినతరువాత మా యింటికి వసావుకదూ ? అయినా నాకు నమ్మకము లేదులే. మీరెక్కడ, యిప్పుడు యింటర్ నేషనల్ కళాకారులు"

"రోజా మరీ అంత పొగడకు. తప్పకుండా వసాను. మీటింగు అయిపోయినవెంటనే మీ యింటికి వసాను."

"డిన్నర్‌కూడ అక్కడే మర్చిపోవద్దు. నీకోసం ఎదురు చూసూవుంటాను. గుడ్‌బై !"

"అయిపోయిందయ్యా బోరింగ్. యిప్పటివరకు బోర్‌కొట్టింది కదురా మీ ప్రేమాయణం వినలేక !"

"పోరా ! అదిసరేగాని, త్వరగా పోదాంపద. మీటింగుకు తయారుకావాలి."

* * *

అ స్తమించిపోతున్నా సూర్యుడు కడసారిగా విసరి తన శ క్తినంతా మేళవించి, తన బంగారు కిరణాలు విసరివేస్తున్నాడు. కాలేజీడే కాబట్టి విద్యార్థుల మోములు ఆ బంగారు కాంతిలో ప్రకాశిసూ సూర్యునితో పోటీచేస్తున్నాయి. నా ముఖం వారిద్దరినీ పోటీచేసి ప్రకాశిస్తున్నది.

ప్రోగ్రాం మొదలుపెట్టినారు. ప్రెసిడెంట్, అతిధి వేదికమీద ఆసీనులై వున్నారు. దీక్షగా చూచాను. అతిధిని ఎక్కడో చూచినట్లు జ్ఞాపకము. ఎక్కడ.... జ్ఞాపకం రావటములేదు.

పరిచయ వాక్యాలు ముగిసినవి. ఆయనఎవరోకాదు. నేను ఎన్ని రోజులనుండియో కలుసుకోవాలి చూడాలి అనుకొంటున్న అంతర్జాతీయ చిత్రకారుడు శ్రీ బాపు గారు. నాకు ఎంతో సంతోషం వేసింది. ఎలాగైనా వారిని కలుసుకోవాలి అని అనుకొన్నాను.

"మధుసూదనరావుకు చిత్రకళాప్రదర్శనలో ప్రథమ బహుమతి పొంది, జపాను పంపబడ్డ చిత్రానికిగాను. వచ్చిన బహుమతిని శ్రీ బాపుగారు అందజేస్తారు." ఇంకా ఏ మేమో పొగిడారు ఫాదర్ !

"మధుసూదనరావు వెంటనే వేదికపైకి వచ్చి బహుమతిని తీసుకొనగోరుచున్నాను."

చప్పట్లు విపరీతంగా మ్రోగాయి. లేచి వేదిక పైకి వెళ్ళాను. నాకు స్వర్గంలోకి పోయినట్లుంది. ఒక్కసారి ప్రేక్షకులవైపు తిరిగి చూచాను. దగ్గరలో సత్యం, ప్రకాష్, రహీమ్ నావైపే చూస్తున్నారు నాకు భయం వేసింది. వాళ్ళ చూపులు ఎంతో క్రూరంగా వున్నవి.

శ్రీ బాపుగారు నిలబడ్డారు. బంగారు కప్పును చేతిలో వుంచుతున్నారు నాకు యిందాకటి భయము పోయింది. నా కళానైపుణ్యానికి ప్రతిఫలం ఘనగౌరవము, బంగారుకప్పు నా స్వంతం కాబోతున్నది. ఎన్నో రోజుల నుండి కలుసుకోవాలనుకొన్న శ్రీ బాపుగారు నాకు బహుమతిప్రదానము చేయబోతున్నారు.

"మధు ! యింకా నీవు బాగుగా కృషిచేయి. ఎంతో అభివృద్ధిలోకి రాగలవు. ఇప్పుడు నిన్ను చూసుంటే నాకు ఎంతో గర్వంగా వుంది. భరతమాత యొక్క ఆభరణాలు యింకా వున్నారు; ఎప్పుడు వుండాలికూడా. నిన్ను చూచి ఈ కళాశాల ఎంత గర్వ పడుతుందో. ఇంకా ఎంతో అభివృద్ధిలోకి రావాలని. కోరుతూ వుంటాను."

బంగారు కప్పును నా చేతులలో వుంచారు. ఎన్నో మెరుపులు నా ముఖంపై పడ్డాయి. బాపుగార్కి నమ స్కరించి క్రిందికి దిగి వచ్చాను.

ఎంతోమంది వచ్చారు నన్ను ఎతుకున్నంతపని చేశారు. సత్యం, ప్రకాష్, రహీమ్ మాత్రం దూరంగా నిలబడి నా వైపు చూస్తున్నారు.

"మీటింగు అయిపోయింది, నేనుకూడా బయలు దేరాను."

"ఎన్నెన్నో ఆలోచనలు. ఈ కప్పును నా జీవి తాంతం వుంచుకోవాలి. ఇది నా జీవితంలో మరపురాని రోజు."

రోజా చెప్పినమాటలు గుర్తుకు వచ్చినవి. తప్ప కుండా వసావుగదూ ? మీటింగు అయిపోగానే వస్తావుగదూ ?

కొంచెందూరం పొలాలలోగుండా పోవాలి. వాళ్ళ ఫాదర్ మంచిగాలికోసం పొలాల మధ్యలో కట్టించు కొన్నారు. కొంచెం భయము కలిగింది. తప్పదు పోవాలి. లేకపోతే రోజా అపార్థముచేసుకుంటుంది.

మర్రిచెట్టు దావిదగ్గఱకు వచ్చాను. కొంచెం భయం కల్గింది. అక్కడ జరిగినవి జరగనివి కథలుగా చెప్పు కుంటారు.

ఒకసారి బంగారు కప్పువైపు చూచాను చిక్కని చీకటిలోకూడా తళతళ మెరుస్తుంది. కొంచెం దూరము నడిచాను. నా వెనుక కొందరు నడచి వసు న్నట్లు అడుగుల శబ్దం. వెనుకకు తిరగబోయాను అంతే.

ఆరుహస్తాలు నన్ను బంధించాయి. తప్పించుకొనే శక్తిలేదు. నా ప్రాణానికన్న మిన్నయైన చిత్రకళాప్రతిఫలాన్ని రెండు చేతులతో గుండెకు హత్తుకున్నాను. చిక్కని చీకటి. ఎవరుఎవరైంది ఏమి కనిపించుటలేదు.

"ఎవరుమీరు ? ఏమికావాలి. నన్ను వదలండి."

"వాగుతున్నాడు నోరుముయ్యండిరా ?" గుర్తుకువచ్చింది ఆ మాట సత్యంది !

సత్యం.... సత్యం.

"సత్యంలేదు గిత్యంలేదు ఆ కప్పు యిలాయివ్వు."

ఇవ్వబోయేదాకా ఆగలేదు. ఎప్పుడో లాక్కున్నాడు.

నన్ను వదలిపెట్టారు వాళ్ళు కప్పుతో బయలుదేరారు.

"సత్యం....సత్యం....మీరు నా చిత్రకళాప్రతిఫలాన్ని, నా హృదయాన్ని తీసుకెళ్తున్నారా ? పొండి"

"ముగ్గురు మూడు మతాల దైవప్రతినిధుల పేర్లు పెట్టుకున్నారు. మిమ్ములను ఆ దేవుళ్ళుకూడా క్షమించరు పొండి !"

"సత్యం, ప్రకాష్, రహీమ్ మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. ఆ కప్పు నా కివ్వండి మీకు ఎంత డబ్బు కావాలంటే అంత యిస్తాను, యివ్వండి"

"ఇక లాభంలేదురా రహీమ్, ప్రకాష్, వాడిని నాలుగు పోట్లు వేసి రండిరా ?"

"సత్యం నన్ను చంపించకు. నాకు ఏమీవద్దు. నా కళాప్రతిఫలాన్ని దొంగిలించి పోతున్నావు. పో ! పో నిన్ను ఆ దేవుడుకూడా క్షమించడు."

"ఆఁ సత్యం! వీళ్లు నన్ను చంపటానికి వస్తున్నారు. వద్దని చెప్పు"

"సత్యం....నన్ను....చంపించ....వద్దు"

"అమ్మా"........"

"అంతలోనే నీవు నిద్రలేపావురా సత్యం ! ఏమిటోరా యిలాంటి పిచ్చి,పిచ్చి కలలు వచ్చి నన్ను నిరాశా పరుణ్ణి చేస్తున్నవి. తరువాత ఏమి అయేదో లేపకుండా వుండాల్సిందిరా"

"ఏమి లేపకుండా వుండమంటావురా నాయనా ! నీ అవతారం, ఆ కలవరింతలు చూచి భయంవేసింది. ఆ రంగులు అవన్నీ ఏమిటి మొఖంనిండా పులుముకొన్నావు. టేబుల్ నే పూల పాన్పు చేసినావు."

"ఆఁ" బెదిరిన లేడిలా అద్దంలో చూచుకొంటూ 'ఛ,ఛ ఈ రంగులన్నీ ఏమిటి ?'

"ఏమిటా నా మొఖం. నన్నడుగుతావేరా. అసలు రంగులు ఎందుకు పులుముకున్నావో చెప్పు."

"ఏమని చెప్పమంటావురా ? నన్ను తలచుకుంటే నాకే ఏడుపు వస్తుంది."

"ఏడుపులేదు గిడుపులేదు. అసలు సంగతి చెప్పరా !

